ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుని గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంట

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 317 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన బకాయి రూ. 1.77 లక్షల కోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి భారత ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించా ల్సిన సర్దుబాటు చేసిన స్థూల రాబడి(ఏజీఆర్) బకాయిలు రూ. 1.77 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. ఈ మేరకు అధికారి క డేటా వివరాలను ప్రభుత్వం పార్లమెంటుకు

### వాణిజ్య ఒప్పంద ప్రభావం పడొచ్చు

మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై వెలువడిన భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ప్రభావం ఈవారం మన స్టాక్ మార్కెట్లపై ఉంటుంది. మన వస్తువులపై అమెరికా టారిఫ్‌లు 50% నుంచి 18 శాతానికి తగ్గుతాయి. సముద్ర ఉత్పత్తులు, జౌళి, ఇతర కార్మిక ఆధారిత రంగాలకు ప్రయోజనం కలగనుంది. సాంకేతికంగా చూస్తే నిఫ్టీ-50కి 25,500 పాయింట్ల వద్ద మద్దతు, 25,750 వద్ద నిరోధం కనిపించొచ్చు.



## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఆశాభావం

**ఈసారి అత్యధికంగా పోలింగ్ జరగడం మాకు కలిసొస్తుంది!**

**'మున్సిపల్'లో సత్తా చాటుతామని కమలం ధీమా**

**పోలింగ్ శాతం పెరగడం తమకు కలిసొస్తుందని బీజేపీ అంచనా**

**మంచి ఓట్లు, సీట్లు సాధిస్తామని బీజేపీ నాయకత్వం ఆశాభావం**

**ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని భావన**

హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని బీజేపీ పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. పోలింగ్ సరళిని పరిశీలించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం, అత్యధికంగా పోలింగ్ శాతం నమోదవడం తమకు ఈసారి కలిసొస్తుందని భావిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ జరిగిందని, అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా - మిగతా3లో

# 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు



- 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయన్న సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వెల్లడి
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో ప్రకటన
- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి
- నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు

హైదరాబాద్

2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు : 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే - మిగతా3లో

# నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు




- అధికారులకు ఈసీ దిశానిర్దేశం
- మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ
- శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి జరగనున్న ఓట్ల లెక్కింపు
- లెక్కింపు, ఫలితాల వెల్లడి ప్రక్రియపై అధికారులకు ఈసీ దిశానిర్దేశం
- కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి

హైదరాబాద్

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు శుక్రవారం వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు. - మిగతా3లో



## రేవంత్ రెడ్డికి విద్యార్థుల సమస్యలపై సమీక్షించే తీరిక లేకపోవడం సిగ్గుచేటు

**నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించే తీరిక లేకపోవడం విచారకరం**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు**

**ఉస్మానియాకు వెళ్లి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రెండున్నరేండ్లుగా చేసిన అభివృద్ధి ఏముంది?**

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక పాఠశాలలో భోజనంలో కల్తీ జరిగి అస్వస్థతపాలవుతున్న విద్యార్థులపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించే తీరికలేకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండలం ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కల్తీ ఆహారం మాకొద్దు అంటూ రోడ్డెక్కిన విషయం, హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో భోజనం బాగుండటం లేదని విద్యార్థుల నిరసనలపై ట్వీట్ ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా



- కొత్తగా 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా ఊపిన రక్షణ శాఖ
- కాంబాట్ క్షిపణుల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
- కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి



## ఆదాయ పన్ను వసూళ్లు పెరగడం అంటే మధ్యతరగతి ప్రజలను అణచివేస్తున్నట్లు కాదు

- నిర్మలా సీతారామన్
- 2026-27 బడ్జెట్‌పై రాజ్యసభలో చర్చించిన కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్‌పై విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టిన నిర్మలా
- పన్ను వసూళ్ల పెరుగుదల ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని వెల్లడి




## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

- వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన
- భారత్- యూఎస్ ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు
- దీనిపై స్పందించిన భారత్
- ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడి

## సంపాదకీయం

# కార్యకర్తలను విస్మరిస్తున్న పార్టీలు

రాజకీయ పార్టీల మనుగడ వెనుక ఆ పార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగం ఆధారారపడి ఉన్నాయనేది నిర్వివాద అంశం. అదే రాజకీయ పార్టీలు ఇటీవలి కాలంలో కార్యకర్తలపట్ల అనుసరిస్తున్న వైఖరి అవకాశవాదాన్ని బట్టబయలు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ పరిణామం ప్రాంతీయ పార్టీలలో నూటికి నూరు శాతం కనిపిస్తూ ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, వైయస్ఆర్, కాంగ్రెస్, జనసేన పార్టీలు, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధానంగా ప్రాంతీయ పార్టీలుగా మనుగడ సాగిస్తున్నాయి. 1982లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 22 సంవత్సరాల 302 రోజులు, 2001లో ఆవిర్భవించిన తెలంగాణ (భారత) రాష్ట్ర సమితి పార్టీ 9 సంవత్సరాల 187 రోజులు, 2011 లో ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాలు అధికారం అనుభవించాయి. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో గత 17 నెలలనుంచి ప్రధాన భాగస్వామిగా అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఇంకా 3 సంవత్సరాలకు పైగా కచ్చితంగా అధికారంలో ఉంటాయి. కార్యకర్తల సమయం, డబ్బు, కుటుంబాల త్యాగ ఫలితంగానే ఈ విధంగా ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ సుదీర్ఘ కాలంనుంచి మనుగడ సాగిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ కార్యకర్తలు చనిపోయినప్పుడు సంబంధిత కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్సు చెక్, కార్యకర్తకు లేదా వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే వారికి సిఎం రిలీఫ్ ఫండ్ తప్ప కార్యకర్తలకు ఇతర లబ్ధి చేకూరుతున్నట్లు ఏమీ కనిపించడం లేదు. వాస్తవంగా రాజకీయ చదరంగంలో పావులుగామారి చురుకుగా ఉండే కార్యకర్తలు అనేక మంది కేసుల్లో ఇరుక్కుంటున్నారు. వారిని పట్టించుకునే నాథుడే లేక వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. మరి కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. రాజకీయ వైరంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబ సభ్యులను సంబంధిత పార్టీ స్థానిక నాయకులు కలిసి తాత్కాలిక ఖర్చులకు కొద్దిగా డబ్బులు ఆ కుటుంబానికి ఇచ్చి పార్టీ మీకు అండగా ఉంటుందని సమయానుకూల హామీలు గుప్పిస్తారు. తరువాత ఎవరి దారి వారిదే. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలు మాత్రం రోడ్లపాలే. కార్యకర్తలు తమ పార్టీలను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. అధికారంలో లేనప్పుడు కుటుంబ సభ్యులుగా, అధికారంలో ఉన్నప్పుడు అంటరానివారుగా చూస్తూ కార్యకర్తల జీవితాలతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈ పరిణామం అన్ని ప్రాంతీయ పార్టీలలో కనిపిస్తూ ఉంది. ప్రాంతీయ పార్టీలు అన్నీ వ్యక్తిగత పార్టీలు. అందువలన ఆ పార్టీలన్నీ వాటి అధినేతలైన ఏక వ్యక్తి నిర్ణయాలపైన ఆధారపడి వ్యవహారాలు నడిపిస్తూ ఉంటాయి. గత కొద్ది కాలంగా ఈ పార్టీలలో సిద్ధాంతాలు, విలువలు ఏమీ కనిపించడం లేదు. అధికారమే ధ్యేయంగా పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అధికారం లేనప్పుడు క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడి పార్టీకి పని చేసిన వారికే టికెట్లు ఇస్తామని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పార్టీల అధిష్టానం తెలియచేస్తూ ఉంటుంది. పార్టీల అధిష్టానం మాటలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఇల్లూ, వళ్ళూ గుల్ల చేసుకుని పార్టీకి కష్టపడుతూ ఉంటారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ పార్టీల అధిష్టానం స్వరంలో మార్పు కనిపిస్తూ ఉండడం నిత్యకృత్యంగా మారింది. అందుకు డబ్బు, కులం, పరపతి కలిగిన వ్యక్తులను ఎక్కడెక్కడినుంచో తెచ్చుకుని వారికి ఎంఎల్ఎ, ఎం.పి. టికెట్లు కేటాయిస్తున్నారు. మరికొన్ని పార్టీలైతే అప్పటి వరకు తమ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ప్రత్యర్థి పార్టీ నాయకులను స్థానిక కార్యకర్తలు, నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీలో చేర్చుకుని వారికి టికెట్లు ఇస్తూ ఉన్నాయి. అయినా అధికారం కోసం కార్యకర్తలు, నాయకులు అధినేత నిర్ణయాన్ని గౌరవించి తమ అభ్యర్థి విజయానికి కష్టపడుతున్నారు. అధికారం లభించాకయినా రాజకీయ పార్టీలు కార్యకర్తలకు న్యాయం చేస్తున్నాయా? అంటే అదీ లేదు. అధికారం లభించాక డబ్బు, కులం, పరపతి అవసరంలేని శాసనసభ్యుల కోటాలో, గవర్నర్ కోటాలో శాసనమండలి స్థానాలు, రాజ్యసభ స్థానాలు ప్రతి పార్టీకీ అనేకం లభిస్తాయి. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి వారికి న్యాయం చేయాలని ఈ ప్రాంతీయ పార్టీలకు నిజంగా ఉంటే ఈ పదవులు వారికి ఇవ్వవచ్చు. కానీ ఇప్పటి వరకు ఏ పార్టీ అయినా సామాన్య కార్యకర్తకు ఎంఎల్ఎ కోటా, గవర్నర్ కోటాలోని శాసనమండలిలో స్థానం లేదా రాజ్యసభలో స్థానం కల్పించాయా? కనీసం నామినేటెడ్ పదవులలో కూడా క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఏ పార్టీ న్యాయం చేయడం లేదు అని కచ్చితంగా చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో గ్రామస్థాయి నాయకునికి రాష్ట్ర స్థాయి పదవులు, ఎంఎల్ఎ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకునికి చిన్న, చిన్న డైరెక్టర్ పదవులు కేటాయించడం అన్ని పార్టీలలో కనిపిస్తూ ఉంది. ఈ పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయో? ఆ పార్టీల అధిష్టానానికే తెలియాలి. సాంకేతికత, సలహాదారులపై ఎక్కువగా ఆధారపడుతూ ఉండడంతో పార్టీల అధినేతలకు, క్షేత్రస్థాయిలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తకు మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది అనడం ఎటువంటి సందేహం లేదు. కార్యకర్తలతో సమావేశమై వారిని స్వేచ్ఛగా మాట్లాడనిచ్చే పరిస్థితి ఏ అధినేత చేయడం లేదు. కార్యకర్తను స్వేచ్ఛగా మాట్లాడనిస్తేనే కదా పార్టీ లోటుపాట్లు అధినేతకు తెలిసేది. కార్యకర్త దగ్గర తాము చేసే తప్పులను చెప్పించుకునేందుకు ఏ పార్టీ అధినేత సాహసించడం లేదు. తాము చెప్పిందే కార్యకర్తలు వినాలి అనే ధోరణితో ప్రతి పార్టీ అధినేత వ్యవహరిస్తూ ఉన్నారు. ఒకవేళ ఏ కార్యకర్త అయినా అధినేతలు చేసే తప్పులు ఎత్తిచూపితే ఆ కార్యకర్త బతుకు బస్టాండే. తన తప్పులు ఎత్తిచూపిన కార్యకర్త దశాబ్దాలు పాటూ పార్టీ కోసం కష్టపడినా పట్టించుకోకుండా వారిని డస్ట్‌బిన్‌లో వేసేసే పరిస్థితి ప్రతి పార్టీలో కనిపిస్తూ ఉంది. పార్టీల అధినేతలందరూ పార్టీ సమావేశాల్లో కూడా తమను వ్యక్తిగతంగా పొగిడించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో అష్టకష్టాలు అనుభవిస్తూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తను మించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై పోస్టులు పెట్టే వారికి, ప్రత్యర్థి పార్టీల నేతలను తిట్టే వారికి, భజనపరులకు ఇటీవల అన్ని పార్టీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండడం స్పష్టంగా కనిపిస్తూ ఉంది. పార్టీలు చేసే మంచి పనులను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసేది. అధినేతలు ఇచ్చే అలివికాని హామీలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తీసుకుపోయేది, అధినేతలు ప్రత్యర్థి పార్టీలపై రాజకీయ అవసరాల కోసం చేసే విమర్శలకు క్షేత్రస్థాయిలో అండగా నిలబడేది కార్యకర్తలే. అటువంటి నిజమైన కార్యకర్తలను విస్మరిస్తున్నందు వలనే తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ

# మహిళా శక్తి : భారత పురోగతికి పునాది




భారతదేశ సామాజిక చరిత్రలో మహిళల పాత్రను, వారి సాధనలను, సమానత్వం కోసం సాగిన పోరాటాన్ని స్మరించుకునే ముఖ్యమైన సందర్భాలలో జాతీయ మహిళా దినోత్సవం ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రతి ఏటా ఫిబ్రవరి 13న జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా భారత సమాజం మహిళా శక్తిని గౌరవిస్తూ, వారి కృషి దేశ నిర్మాణంలో ఎంత కీలకమో గుర్తు చేసుకుంటుంది. ఈ దినోత్సవం కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, మహిళల హక్కులు, అవకాశాలు, సవాళ్లు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆలోచనకు ప్రేరేపించే వేదికగా నిలుస్తుంది. భారతదేశం వంటి వైవిధ్యభరిత దేశంలో మహిళల స్థానం, వారి పురోగతి, ఇంకా ఎదుర్కొంటున్న అడ్డంకులు ? ఇవన్నీ ఈ సందర్భంగా విశ్లేషించాల్సిన కీలక అంశాలుగా నిలుస్తాయి. భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా భావించే పరంపర ఎంతో పురాతనమైనది. వేదకాలంలోనే గార్గి, మైత్రేయి వంటి మహిళలు తత్వచింతనలో విశిష్ట స్థానాన్ని సంపాదించగా, మధ్యయుగాల్లో అనేక సామాజిక ఆంక్షలు మహిళల స్వేచ్ఛను పరిమితం చేశాయి. అయినప్పటికీ, భారత మహిళలు ప్రతి దశలోనూ తమ ప్రతిభను, పట్టుదలను చాటుతూ ముందుకు సాగారు. జాతీయ మహిళా దినోత్సవం ఆ చారిత్రక ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, సమాన హక్కుల కోసం జరిగిన ఉద్యమాల ప్రాధాన్యాన్ని వెలుగులోకి తీసుకొస్తుంది. మహిళా విద్య, ఆర్థిక స్వావలంబన, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలు సమాజ పురోగతికి ఎంత అవసరమో ఈ దినోత్సవం స్పష్టంగా తెలియజేస్తుంది. స్వాతంత్ర్య సమరంలో భారత మహిళల పాత్ర విశేషమైనది. సరోజినీ నాయుడు, అరుణ ఆసఫ్ అలీ, కస్తూర్బా గాంధీ వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్యానికి తమ వంతు కృషి చేశారు. వారి త్యాగాలు, నాయకత్వం మహిళల సామాజిక చైతన్యానికి దారితీశాయి. స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి పునాది వేసింది. అయినప్పటికీ, చట్టపరమైన సమానత్వం ఉన్నప్పటికీ సామాజిక వాస్తవికతలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విరుద్ధ పరిస్థితిని సరిచేయడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆధునిక భారతదేశంలో మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, వైద్యం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో అద్భుత విజయాలను సాధిస్తున్నారు. అంతరిక్ష పరిశోధనలో నుంచి కార్పొరేట్ నాయకత్వం వరకు మహిళల ప్రతిభ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ, ఉపాధి అవకాశాల విషయంలో ఇంకా అసమానతలు కనిపిస్తున్నాయి. లింగ వివక్ష, బాల్య వివాహాలు, గృహ హింస వంటి సమస్యలు సమాజానికి సవాలుగా మిగిలే ఉన్నాయి. జాతీయ మహిళా దినోత్సవం ఈ సమస్యలను బహిర్గతం చేస్తూ, పరిష్కార మార్గాలపై చర్చకు దోహదం చేస్తుంది. మహిళా సాధికారత అనేది కేవలం ఆర్థిక స్వాతంత్ర్యంతో పరిమితం కాదు; అది సామాజిక గౌరవం, నిర్ణయాధికారం, వ్యక్తిగత స్వేచ్ఛ, భద్రత వంటి అంశాల సమాహారం. మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కృషికి తగిన గుర్తింపు లభించడం చాలా సందర్భాల్లో కష్టసాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో జాతీయ మహిళా దినోత్సవం మహిళల శ్రమను, మేధస్సును, నాయకత్వాన్ని గౌరవించే సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. మహిళలపై ఉన్న మూఢనమ్మకాలు, సామాజిక పరిమితులను అధిగమించడానికి విద్య, చట్టపరమైన అవగాహన, సామాజిక మద్దతు అత్యంత అవసరం. ప్రభుత్వ విధానాలు మహిళా సంక్షేమానికి కీలకంగా మారాయి. స్వయం సహాయక సంఘాలు, మహిళా ఉపాధి పథకాలు, ఆరోగ్య బీమా కార్యక్రమాలు, బాలికల విద్యను ప్రోత్సహించే పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయి. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం కూడా ఒక ముఖ్యమైన ముందడుగు. అయితే, విధానాల అమలు సమర్థవంతంగా జరగకపోతే లక్ష్యాలు నెరవేరవు. అందుకే అవగాహన, పర్యవేక్షణ, సమాజ భాగస్వామ్యం కీలకం. మహిళలపై హింస, వివక్ష వంటి సమస్యలను నిర్మూలించడానికి కేవలం చట్టాలు సరిపోవు; సామాజిక దృక్పథం మారాలి. కుటుంబ స్థాయిలోనే సమానత్వ భావనను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు సానుకూల దిశా నిర్దేశం చేయవచ్చు. పాఠశాల విద్యలో లింగ సమానత్వంపై అవగాహన కల్పించడం, మీడియా ద్వారా సానుకూల సందేశాలు పంపించడం, సమాజంలో ఆదర్శ మహిళల కథనాలను ప్రచారం చేయడం ద్వారా చైతన్యం పెరుగుతుంది. జాతీయ మహిళా దినోత్సవం ఈ దిశగా సమాజాన్ని ఆలోచింపజేసే వేదికగా నిలుస్తుంది. ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించడం అత్యంత అవసరం. మహిళల ఉపాధి అవకాశాలు పెరిగితే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా దేశ ఆర్థిక వృద్ధికి కూడా దోహదం చేస్తుంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం వంటి విభాగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. డిజిటల్ సాంకేతికత మహిళలకు కొత్త అవకాశాలను తెరుస్తోంది. ఆన్‌లైన్ వ్యాపారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలు మహిళల స్వావలంబనకు బాటలు వేస్తున్నాయి. ఈ మార్పులు సమాజంలో మహిళల స్థానాన్ని బలపరుస్తున్నాయి. జాతీయ మహిళా దినోత్సవం ఒక స్మరణిక మాత్రమే కాదు ? అది సమానత్వం, న్యాయం, గౌరవం అనే విలువలను పునరుద్ఘాటించే సామాజిక ఉద్యమం. మహిళల సాధికారత లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు. సమాజంలోని ప్రతి వర్గం మహిళల హక్కులను గౌరవిస్తూ, వారికి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలి. కుటుంబం నుంచి ప్రభుత్వ వ్యవస్థల వరకు ప్రతి స్థాయిలో మహిళా భాగస్వామ్యం పెరిగితేనే సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుంది. భారత మహిళల చరిత్ర పోరాటాల, విజయాల, ఆశయాల సమాహారం. ఫిబ్రవరి 13న జరుపుకునే జాతీయ మహిళా దినోత్సవం ఆ చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్తు దిశగా అడుగులు వేయడానికి ప్రేరణనిస్తుంది. మహిళల ప్రతిభకు, శ్రమకు, ఆత్మవిశ్వాసానికి సముచిత గౌరవం లభించినప్పుడే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. ఈ దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది ? మహిళా సాధికారత అనేది దేశ అభ్యున్నతికి పునాది. మహిళలను గౌరవించే సమాజమే శక్తివంతమైన, సమానత్వభరితమైన భవిష్యత్తును నిర్మించగలదు.

# వాణిజ్య ఒప్పందం భారత్‌కు నష్టమా?

భారత్ అమెరికా యూరోపియన్ యూనియన్ల మధ్య కొన్నేళ్లుగా జరిగిన చర్చలు ఒక కొలిక్కి వచ్చి వాణిజ్య ఒప్పందాలు కుదిరిన పూర్వరంగంలో అవి భారత ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఏ మేరకు తోడ్పడుతాయనే తర్జనభర్జనలు సాగుతున్నాయి. జనవరి 27న 27 దేశాల ఇయుతో ఒప్పందం కుదిరి అంతర్జాతీయ వాణిజ్యంలో కొత్త శకం ప్రారంభమైంది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు, ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలుత ప్రకటించగా మోడీ ఆ తర్వాత ధ్రువీకరణ చేశారు. చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని ఈ ఒప్పందాలు వచ్చే ఏడాది ఆరంభంలో అమలులోకి వస్తే మనం ఆ దేశాలకు ఎగుమతి చేసే వస్తువుల ధరలు తగ్గి, గిరాకీ పెరిగి వాణిజ్యం ఇతోధికంగా వృద్ధిచెంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి సత్వర ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు. మన ఎగుమతులలో 20 శాతం అగ్రరాజ్యం అమెరికాకే జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికాను గొప్పదేశంగా చేసేపేరిట ఇన్నాళ్లూ భారత సహా అనేక దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తూ ప్రపంచ వాణిజ్య విస్తరణకు అవరోధాలు కల్పించడం, అనిశ్చితి నెలకొనడం తెలిసిందే. ప్రపంచ జిడిపిలో 23% వాటా కలిగి, 200 కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహించే భారత, 27 యూరోపియన్ దేశాల మధ్య ఇలాంటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం ఏ రకంగా చూసినా పెద్ద ముందడుగు. ట్రంప్ భారత దిగుమతులపై తొలుత 10% ఉన్న సుంకాలను 25 శాతానికి, తదుపరి రష్యాతో చమురు కొంటున్నారనే కుంటి సాకుతో 25 శాతం అదనపు సుంకాలను విధించడం వల్ల అవి 50 శాతానికి పెరిగి మన వస్తువుల ఖరీదు పెరిగి, మహిళలు, శ్రామిక వర్గం అధికంగా పని చేసే రొయ్యలు, చేపలు, తదితర సముద్రపు ఉత్పత్తులు, తోలు ఉత్పత్తులు, రెడీమేడ్ దుస్తుల పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాల నుండి రొయ్యలు, చేపలు, ఇతర సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావంపడి లక్షలాది మంది మహిళలు, శ్రామికులు ఉపాధి కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ నుండి 90% రొయ్యల ఎగుమతులు, అదీ అమెరికాకే జరుగుతున్నాయి. వెనెజువె లా చమురు నిల్వల దోపిడీకి ట్రంప్ ఆ దేశం అధ్యక్షుడు మదురోను రహస్య ఆయుధాలు ప్రయోగించి సైనిక విమానాలలో తరలించి అమెరికాలో నిర్బంధించారు. ఇప్పుడు ఆ చమురును భారత్‌కు అమ్మజూపుతున్నారు. డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను బలప్రయోగంతో స్వాధీనం చేసుకోవడానికి చేసిన యత్నాలను, అదనంగా 10% దిగుమతి సుంకం విధించడాన్ని డెన్మార్క్ ప్రభుత్వం, నాటో కూటమి సభ్యదేశాలు తీవ్రంగా వ్యతిరేకించి ప్రతిఘటించడంతో ట్రంప్ తోకముడవక తప్పలేదు.

ఇన్నాళ్లు నాటో కూటమి సభ్యదేశాలుగా అమెరికాకు వంతపాడినా తమపై కూడా ట్రంప్ బెదిరింపులకు దిగడంతో ఇయు దేశాలు 145 కోట్ల జనాభాతో పెద్ద మార్కెట్‌గా ఉన్న భారతతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. అమెరికా పెత్తందారీ, బెదిరింపు వైఖరి వల్ల భారతదేశం కూడా మన ఉత్పత్తులకు అనువైన ప్రత్యామ్నాయ మార్కెట్‌ల కోసమే ఇయుతో ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. చైనా చవక ఉత్పత్తులు వచ్చి పడుతున్న వేళ ధరలు తగ్గడానికి ఈ స్వేచ్ఛా వాణిజ్యం ఉభయులకు శ్రేయస్కరమని నేతలు భావిస్తున్నారు. 200 బిలియన్ డాలర్ల వాణిజ్యంతో ఇయు భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. వస్తు సేవల వాణిజ్య శేషం భారత్‌కు అనుకూలంగా ఉంది. దాదాపు 98% వాణిజ్యం సుంకాలులేకుండా స్వేచ్ఛగా జరగడం వల్ల భారత ఉత్పత్తుల ధరలుతగ్గి గిరాకీ మరింత పెరిగి దేశీయంగా వస్త్ర పరిశ్రమ, రెడీమేడ్ దుస్తులు, తోలు, సముద్ర ఉత్పత్తుల పరిశ్రమల్లో మన మహిళలు, శ్రామికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత పెరిగి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. భారీ జనాభాతో మొదటి స్థానంలో ఉన్న భారత్‌లో మధ్య తరగతి, ఉన్నత వర్గాల సంఖ్య క్రమేపీ పెరుగుతున్నందున చాక్లెట్‌లు, బిస్కెట్‌లు, పాస్తా, పేస్ట్రీలు తదితర ఉత్పత్తులను సుంకం లేకుండా అనుమతి ఇస్తారు. వివిధ రకాల కార్లపై ప్రస్తుతం ఉన్న 110% ఉన్న దిగుమతి సుంకాలను భారత్ క్రమేణా 10 శాతానికి తగ్గిస్తుంది. ధరలు తగ్గి విదేశీ కార్లకు, మద్యానికి గిరాకీ పెరగవచ్చు. అది ఉన్నతవర్గాలకు ఉపయోగం. గత ఎడాది జులైలో బ్రిటన్ భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం ఇంకా అమలు కాలేదు. అందువల్ల 27 ఇయు దేశాలు ఆమోదించాకే ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది. అందుకు దౌత్యపర కృషి అవసరం. మిషన్- 500 పేరుతో 2030 నాటికి భారత అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలనే ప్రయత్నాలు ఇప్పుడు అమలు కావచ్చు. మొక్కజొన్న, సోయాబీన్ తదితర వ్యవసాయ ఉత్పత్తులు అధికంగా కొనడానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ చెప్పగా, వ్యవసాయ, పాడి పరిశ్రమల ఉత్పత్తులను అనుమతించబోమని ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేసినా, నాలుగైదు రోజుల్లో అసలు ఒప్పందం వెలుగులోకి వస్తేగానీ అది దేశానికి మేలు చేస్తుందా లేక అమెరికా దిగుమతులు సున్నా సుంకాలతో కుప్పతెప్పలుగా వచ్చి చేటు చేస్తాయా అనేది తేలుతుంది. అమెరికా 18% సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం సున్నా సుంకాలను అనుమతించడం అమెరికా బెదిరింపులకు భయపడి లొంగిపోవడమేనని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేయగా లోక్‌సభ పదేపదే వాయిదా పడింది. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానం ఇవ్వకుండా ప్రధాని మోడీ దాటవేయడం, మహిళా ఎంపిలు దాడి చేసే ప్రమాదం ఉందని, సభకు రావద్దు అని స్పీకర్ ప్రధానికి చెప్పడం శోచనీయం. పార్లమెంటులో ప్రధానికే రక్షణ కల్పించలేని ఎన్‌డిఎ ప్రభుత్వం దేశప్రజలను ఏమి రక్షిస్తుందని ప్రతిపక్షాలు నిగ్గ దీశాయి. భారత- ఇయు ఒప్పందం దరిమిలా దుందుడుకు వైఖరివల్ల ఏకాకిగా మారుతున్న అమెరికా వారం రోజుల్లో భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం గమనార్హం. అమెరికా, ఇయు దేశాల కఠిన నియంత్రణా విధానాలు, భారత ఉత్పత్తులపై, మొక్కలు, పశువులకు సంబంధించిన నిబంధనలు అమలులో అవరోధ కారణాలు కావచ్చు. ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, పరిశ్రమల నుండి వెలువడే బొగ్గు పులుసు వాయువులు, కార్బన్ బోర్డర్ నియమ నిబంధనలున్నాయి. ఈ కాలుష్యాన్ని నివారించడానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడానికి మరిన్ని పెట్టుబడులు కావాలి. అయితే భారత్, ఇయు దేశాలు విలువ గొలుసులో వేర్వేరు స్థాయిల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఉత్పత్తి కార్యకలాపాలలో విరుద్ధ అంశాలు లేవు. ఉభయులూ ఎవరి పరిశ్రమల్లో ఉత్పాదకశక్తి, నాణ్యత పెంచుకోవచ్చు. ప్రపంచంలో అమెరికా పెద్ద ఆర్థిక వ్యవస్థ కాగా, ఇయు రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థ. భారత్‌ది 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థ. భారత్‌లో కోట్లాది మంది జీవితాలతో ముడిబడ్డ సేద్యం, పాడి పరిశ్రమ, కోళ్ల ఉత్పత్తులను, ఆహార ధాన్యాలను ఈ ఒప్పందాలలో చేర్చలేదని పాలకులు చెప్పడంలో నిజమెంతో అమలులోకి వచ్చాక తెలుస్తుంది. యూరప్ దేశాలనుండి అత్యాధునిక యంత్రా లు, వైద్యపరికరాలు, మందులు, సుంకాలు తగ్గి భారతీయులకు అందుబాటులోకి రావడం, ఆస్పత్రుల చికిత్సా రంగానికి, ప్రజారోగ్యం రంగాలకు మేలు. భారత చరిత్రలో ఇది అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమనీ, అన్ని వాణిజ్య ఒప్పందాలకు మాతృక అని ప్రధాని మోడీ అభివర్ణించారు. కొత్త ఢిల్లీలో జరిగిన భారత ఇయు 16 వ అగ్రనాయక సభకు మోడీ, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వన్ డెరిలియన్ ఇయు కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా అధ్యక్షత వహించారు.

ధర్మఘంట

# 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా

త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. అదే విధంగా కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి లభించింది. వైభవ్ యాంటీ ట్యాంక్ మైన్స్, పీ-8ఐ విమానాల వంటి కీలక ఆయుధాలకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది.



### 150కు చేరుకోనున్న రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరికొన్ని రోజుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్న వేళ ఈ డీల్‌కు డీఏసీ అమోదం తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రఫేల్ విమానాలను భారత్‌లోనే తయారు చేసే విధంగా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విమానాల విడిభాగాల తయారీ కోసం రఫేల్ మాతృ సంస్థ దసో ఏవియేషన్‌తో భారత్ చర్చలు జరపనుంది. ఫ్రాన్స్‌తో ఈ ఒప్పందం కుదిరితే భారత వైమానిక దళంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 150కు చేరుకుంటుంది. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి.

### సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించే కాంబాట్ క్షిపణులు

కాంబాట్ క్షిపణుల ద్వారా సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చని రక్షణశాఖ తెలిపింది. గగనతలంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించేందుకు ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన విభవ్ యాంటీ- ట్యాంక్ మైన్లు శత్రువుల యుద్ధ ట్యాంకర్‌లను సులభంగా అడ్డుకుంటాయని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ౹-72 ట్యాంకులు, ఆర్మోర్డ్ రికవరీ వెహికల్స్, ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికల్స్‌లను పూర్తిగా మరమ్మతు చేసి, వాటి జీవితకాలాన్ని పెంచుతామని రక్షణశాఖ తెలిపింది.

### 4 మెగావాట్ల సామర్థ్యం గల మెరైన్ గ్యాస్ టర్బైన్ ఆధారిత జనరేటర్ల తయారీ

సముద్ర జలాల్లో జలాంతర్గాములను పసిగట్టడంలో పీ-8ఐ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమైనదని రక్షణశాఖ స్పష్టం చేసింది. భారత నావిక దళానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించింది. నౌకాదళ అవసరాల కోసం 4 మెగావాట్ల సామర్థ్యం గల మెరైన్ గ్యాస్ టర్బైన్ ఆధారిత జనరేటర్లను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయనున్నట్లు వెల్లడించింది. సముద్ర నిఘా సామర్థ్యాన్ని పెంచేందుకు డోర్నియర్ విమానాలకు ఎలక్ట్రో-ఆప్టికల్ లేదా ఇన్‌ఫ్రా-రెడ్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు రక్షణశాఖ తెలిపింది.

### హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గతేడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను ఇక్కడే తయారు చేస్తారు. ఇక్కడి నుంచి మొదటి ఫ్యూజ్‌లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని చెబుతున్నారు.

# అణు విద్యుత్ కేంద్రాల భద్రతపై ఆందోళనలు అవసరం లేదు

దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి విస్తరణ వేగంగా కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, భద్రతా చర్యల గురించి రాజ్యసభకు వివరించింది. కుడంకులం అణు విద్యుత్ కేంద్రం 3వ యూనిట్‌ను 2026లో, 4వ యూనిట్‌ను 2027నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. ప్రశ్నోత్తర సమయంలో సభ్యుల అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ వివరాలు వెల్లడించారు. 2031-32 నాటికి దేశ అణు విద్యుత్ సామర్థ్యాన్ని దాదాపు 22,380 మెగావాట్లకు మూడు రెట్లు పెంచాలని, అలాగే 2047 నాటికి 100 గిగావాట్ల లక్ష్యాన్ని సాధించాలనే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. 'ప్రస్తుతం భారత్ అణు కార్యక్రమం విస్తరణ దశలో ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్లే అణు రంగాన్ని ప్రైవేటు రంగానికి అప్పగించగలిగాం' అని ఆయన అన్నారు. ఇటీవల రాజస్థాన్‌లోని రావల్‌బేటాలో ఉన్న అటామిక్ పవర్ ప్రాజెక్ట్ 700 మెగావాట్ల సామర్థ్యాన్ని ఫిబ్రవరి 10 ఉదయం 5.30 గంటలకు విజయవంతంగా సాధించిందని మంత్రి తెలిపారు. ఇది దేశ అణు రంగంలో మరో మైలురాయిగా ఆయన పేర్కొన్నారు.



### ప్రభుత్వంలోనే ప్రాజెక్టుకు మొదటి అడుగు పడింది!

మరోవైపు, కుడంకులం ప్రాజెక్టు చరిత్ర గురించి ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును 1988లోనే ప్రారంభించాలని ఆలోచన ఉన్నప్పటికీ, నిర్మాణ పనులు కొనసాగలేదన్నారు. అయితే, 2002లో ఎన్‌డీఏ ప్రభుత్వ కాలంలోనే ఆ ప్రాజెక్టుకు మొదటి అడుగు పడిందన్నారు. అనంతరం కూడా నిర్మాణ పనులు నెమ్మదిగా సాగాయని పేర్కొన్నారు. 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పనుల్లో వేగం పెరిగిందని చెప్పారు. 2014 డిసెంబర్‌లో 1000 మెగావాట్ల సామర్థ్యంతో తొలి యూనిట్ పనిచేయడం ప్రారంభమైందని, ఆ తర్వాత రెండో యూనిట్ కూడా పూర్తైందని ఆయన వివరించారు. "ప్లాంటు నిర్మాణంలో మేం నిర్దిష్ట కాలవ్యవధిని పాటిస్తున్నాం. దానికి అనుగుణంగానే పనులు ప్రారంభించాం. ఈ ప్లాంట్ ఎటువంటి భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రభావితం చేయలేవని భావిస్తున్నాను. ఇక ప్లాంట్ విషయానికొస్తే మూడో యూనిట్ 2026లో, నాలుగో యూనిట్ 2027లో పూర్తయ్యే అవకాశం ఉంది. 2031-32 నాటికి అణు సామర్థ్యాన్ని 22,380 మెగావాట్లకు పెంచగలమని అంచనా వేస్తున్నాం. 2025లో 8.8 గిగావాట్లు, 2032లో 22 గిగావాట్లు, 2037లో 47 గిగావాట్లు, 2042లో 67 గిగావాట్లు, 2047లో 100 గిగావాట్లు లక్ష్యంగా పెట్టుకున్నాం" అని జితేంద్ర సింగ్ తెలిపారు.

### భారత్ అణురంగంలో స్వావలంబన దిశగా సాగుతోంది!

మరోవైపు, అణు విద్యుత్ సంస్థ 'ఎన్‌పీసీఐఎల్' పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం 'సీఎస్ఆర్' నిధులను వినియోగిస్తోందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు రామ్‌గోపాల్ యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, గత 10-11 ఏళ్లలో భారత్ అణు రంగంలో స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. 2014లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, దేశ అణు విద్యుత్ సామర్థ్యం 4,780 మెగావాట్లుగా ఉండగా, ప్రస్తుతం 2026 నాటికి అది 8,780 మెగావాట్లకు చేరుకుందని ఆయన వివరించారు. అయితే, అణు విద్యుత్ కేంద్రాల భద్రతపై ఆందోళనలు అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

## ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడులో

# జైషే మహ్మాద్ హాస్తం

దేశ రాజధాని ఢిల్లీ లోని ఎర్రకోట వద్ద గత ఏడాది జరిగిన బాంబు పేలుడు ఘటనపై ఐక్యరాజ్య సమితి కీలక నివేదిక ఇచ్చింది. ఈ పేలుడుతో పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు సంబంధం ఉన్నదని పేర్కొన్నది. ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నప్పటికీ జైషే మహ్మద్ తదితర ఉగ్ర ముఠాలు దక్షిణాసియాలో క్రియాశీలంగా నేర కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి సమర్పించిన నివేదికలో ఈ విషయాలను ప్రస్తావించింది. 'ఆంక్షలు ఉన్నప్పటికీ జైషే ముఠా పలు ఉగ్రదాడులకు పాల్పడినట్లు తెలుస్తున్నది. 2025 నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన ఆత్మాహుతి దాడి అందులో ఒకటని ఒక సభ్యదేశం ఆరోపించింది. అంతర్జాతీయ నిఘా నుంచి తప్పించుకునేందుకు జైషే కొత్త పన్నాగాలు పన్నుతోంది. గత ఏడాది జమాత్ ఉల్ ముమినత్ పేరుతో మహిళా వింగ్‌ను ఏర్పాటు చేసుకుంది. ఇది చాలా ఆందోళనకర పరిణామం' అని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొన్నది.

జమ్ముకశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను కూడా యూఎన్‌వో తన నివేదికలో ప్రస్తావించింది. ఆ దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు హతమైనట్లు తెలిపింది. కాగా జైషే, లష్కరే తాయిబా వంటి ఉగ్ర ముఠాలు ఉనికిలో లేవని గత కొంతకాలంగా పాకిస్థాన్ పదేపదే వాదిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో తాజాగా ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నివేదికతో దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధి బయటపడింది. కాగా ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడి వెనక జైషే మహ్మద్ హస్తం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఎర్రకోట వద్ద ఆత్మాహుతి చేసుకున్న ఉగ్రవాది డాక్టర్ ఉమర్ నబీకి సంబంధించిన ఓ వీడియోను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భారత్ అంతటా ఆత్మాహుతి దాడులకు ఈ ముఠా కుట్రలు పన్నినట్లు ఆ వీడియోలో ఉంది. దానిపై దర్యాప్తు కొనసాగుతున్నది.




## శ్రీలంకకు వరుసగా రెండో విజయం

**కొలంబో :** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో ఆతిథ్య శ్రీలంక జైత్రయాత్ర కొనసాగిస్తోంది. గ్రూప్-బిలో భాగంగా గురువారం ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో 105 పరుగుల భారీ తేడాతో శ్రీలంక ఘనవిజయం సాధించింది. ఈ మెగా టోర్నీలో లంకకు ఇది వరుసగా రెండో గెలుపు కావడం విశేషం. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి పసికూన ఒమన్‌ను చిత్తు చేసింది.పల్లెకెలె అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఒమన్ బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోరు సాధించింది. లంక బ్యాటర్లు కుశాల్ మెండిస్ (45 బంతుల్లో 61), పవన్ రత్నాయకే (28 బంతుల్లో 60) అద్భుత అర్ధశతకాలతో రాణించారు. ఆఖర్లో కెప్టెన్ దసున్ శనక కేవలం 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 50 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు.అనంతరం 226 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన ఒమన్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. లంక బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులకే పరిమితమైంది. ఒమన్ జట్టులో మహమ్మద్ నదీమ్ (53 నాటౌట్) ఒక్కడే అర్ధశతకంతో ఒంటరి పోరాటం చేశాడు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ, దుష్మంత చమీర రెండేసి వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో గ్రూప్-బిలో శ్రీలంక అగ్రస్థానానికి చేరింది.

## డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలి: కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే డిమాండ్

**బెంగళూరు :** డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని 80 నుంచి 90 మంది ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ పునరుద్ఘాటించారు. కర్ణాటకలో గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ సాగుతోంది. ఈరోజు ఇక్బాల్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం శివకుమార్ చేసిన కృషికి ఆయన ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని చాలామంది ఎమ్మెల్యేలు ఆశిస్తున్నారని అన్నారు.కర్ణాటకలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 140 మంది ఎమ్మెల్యేలు మార్పును ఆశిస్తున్నారని, 80 నుంచి 90 వరకు ఎమ్మెల్యేలు ఈ అంశంపై చర్చించుకుంటున్నారని అన్నారు. తామంతా శివకుమార్‌కు మద్దతిస్తున్నామని అన్నారు.ఇదిలా ఉండగా, సిద్ధరామయ్య వర్గానికి చెందిన వారిగా భావిస్తున్న ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనకు వెళ్లడంపై కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. పార్టీ కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి విదేశీ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేల పేర్లను అడిగినట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై జరుగుతోన్న ప్రచారాన్ని తగ్గించే ఉద్దేశంతోనే ఎమ్మెల్యేల విదేశీ పర్యటనకు వెళ్లారని సిద్ధరామయ్య వర్గం చెబుతోందని తెలుస్తోంది.

## ఆదాయ పన్ను వసూళ్లు పెరగడం అంటే మధ్యతరగతి ప్రజలను అణచివేస్తున్నట్లు కాదు



వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు పెరగడం అంటే మధ్యతరగతి ప్రజలను అణచివేయడం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో 2026-27 కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలపై ఆమె ఈ మేర వ్యాఖ్యానించారు. పన్ను వసూళ్లు పెరుగుతున్నాయంటే దేశంలో మధ్యతరగతి వర్గం విస్తరిస్తుందనే అర్థం తప్ప, క్షీణించడం లేదని ఆమె వెల్లడించారు. పన్ను వసూళ్ల పెరుగుదలపై వస్తున్న ఆరోపణలను ఆమె తోసిబుచ్చారు. అది ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు నిదర్శనమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించినట్లు వస్తున్న విమర్శలను ఆమె ఖండించారు. ఏ రాష్ట్రానికి నిధులు నిలుపుదల చేయలేదని నిర్మలా స్పష్టం చేశారు. ఇప్పటివరకూ 48 లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరవేశామన్న కేంద్రమంత్రి, ఈ పద్ధతి ద్వారా అక్రమాలను అరికట్టి 4.31 లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆదా చేసిందని వివరించారు.

## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు




ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన చేసింది. రెండు దేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఈ ట్రేడ్ డీల్ జరిగినట్లు వెల్లడించింది. ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. ఈ ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో అమెరికా ఇటీవల చేసిన సవరణలు రెండు దేశాల మధ్య భాగస్వామ్య అవగాహనలను ప్రతిబింబిస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు విలేకరుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ట్రేడ్ డీల్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో వైట్ హౌస్ చేసిన మార్పుల గురించి రణ్‌ధీర్ జైస్వాల్‌ను విలేకరులు ప్రశ్నించారు. "ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన ఇరుపక్షాల మధ్య పరస్పర అవగాహనకు నిదర్శనం. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాల కోసం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాలు ఫిబ్రవరి 7న ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. భారత్, అమెరికా ఇప్పుడు ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడానికి, మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి. యూఎస్ ఫ్యాక్ట్ షీట్‌లోని సవరణలు ఇరుదేశాల ఉమ్మడి ప్రకటనలో ఉన్న పరస్పర అవగాహనలను ప్రతిబింబిస్తాయి." అని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు.

# రేవంత్ రెడ్డికి విద్యార్థుల సమస్యలపై సమీక్షించే తీరిక లేకపోవడం సిగ్గుచేటు

-మొదటిపేజీ తరువాయి

కొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించే తీరిక లేకపోవడం విచారకరమన్నారు. ఉస్మానియాకు వెళ్లి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రెండున్నరేండ్లుగా చేసిన అభివృద్ధి ఏముంది? అని ప్రశ్నించారు. మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది అనడానికి ముఖ్యమంత్రి పర్ఫెక్ట్ ఉదాహరణ అని ఎద్దేవ చేశారు.రాష్ట్ర అభివృద్ధి కోసమే అంటూ ఇప్పటి వరకు 62 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి సాధించిదేమిటో మొన్నటి కేంద్ర బడ్జెట్ తోనే తేటతెల్లమైందని విమర్శించారు.

ఒకవైపు గురుకులాల ఖ్యాతిని మసకబార్చిన రేవంత్ రెడ్డి, మరో వైపు అంచనాలు పెంచి కమీషన్లు దండుకోవడానికే యంగ్ ఇండియా స్కూల్స్ పేరిట భారీ నాటకానికి తెరతీసిండని ఆరోపించారు.కూట్లో రాయి తీయలేనోడు, ఏట్లో రాయి తీస్తడట అన్నట్లు ఉన్న గురుకులాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం, అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

పురుగుల్లేని అన్నం కోసం విద్యార్థులు నడిరోడ్డెక్కి నిరసన తెలియచేయాల్సిన దుస్థితి కల్పించడమేనా ఇందిరమ్మ రాజ్యం?ఉస్మానియా విద్యార్థులు, తల్లిదండ్రులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా అవమానించడమేనా మీ ప్రజాపాలన?రేవంత్ రెడ్డి పరిపాలన అంటే ప్రగల్భాలు పలకడం కాదు. ప్రతిపక్షాలపై బూతుల వర్షం కురిపించడం అంతకంటే కాదు.హార్వార్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయానికి వెళ్లి వచ్చినా కూడా.. మీరు విద్య పట్ల, విద్యార్థుల పట్ల ప్రాధాన్యం చూపకపోవడం శోచనీయం.ఇప్పటికైనా విద్యాశాఖ మీద దృష్టి



సారించి, గురుకుల విద్యార్థులకు పురుగుల్లేని భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

# కొత్త సీఎస్ జయేష్ రంజన్?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మార్చి 31న పదవీ విరమణ చేయనున్నారు. వాస్తవానికి ఆయన 2025 ఆగస్టు 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని మరో ఏడు నెలల పాటు అంటే ఈ ఏడాది మార్చి 31 వరకూ పొడిగించారు. అందుకే మరోసారి ఆయనకు పొడిగింపు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. ఆయన పదవీ విరమణ దగ్గర పడుతుండటంతోనే, ఇప్పుడు కొత్త సీఎస్ ఎంపికపై చర్చ మొదలైంది. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుత పరిణామాలను గమనిస్తుంటే, 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ఈ అత్యున్నత పదవికి ప్రధాన పోటీదారుగా ఉన్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంపై పూర్తి పట్టు ఉండటంతో పాటు, గత దశాబ్ద కాలంగా కీలక శాఖల్లో ఆయన అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ దిశగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జయేష్ రంజన్ మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని పట్టణ పాలనతో పాటు.. యువజన పురోగతి, పర్యాటక, సాంస్కృతిక శాఖ, క్రీడల శాఖ , పురావస్తు శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా యువ సివిల్ సర్వెంట్లకు మార్గనిర్దేశం చేసే నేషనల్ పూల్ ఆఫ్ ట్రైనర్స్ ఇన్ లీడర్‌షిప్‌లో ఆయన సభ్యులుగా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల సారథిగా జయేష్ రంజన్ చెరగని ముద్ర వేశారు. దాదాపు పదేళ్ల పాటు ఈ శాఖలను పర్యవేక్షించిన ఆయన, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా భారత్‌లోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన



'టీ-హబ్' ఏర్పాటు, వినూత్నమైన ఐటీ , పారిశ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన కృషి మరువలేనిది. విదేశీ పర్యటనల ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్లను తెలంగాణ వైపు ఆకర్షించడంలో ఆయన ప్రత్యేకత చూపిస్తారు. జయేష్ రంజన్ 1992 ఐఏఎస్ బ్యాచ్ ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచారు. ఐఐఎం కలకత్తా , సింగపూర్‌లోని లీ క్వాన్ యూ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి విద్యనభ్యసించిన ఆయన, విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్టగా పేరు పొందారు. గత ఏడాది కాలంగా వివిధ పాలనాపరమైన మార్పుల్లో భాగంగా డిసెంబర్ 2025లో ఆయన పరిశ్రమల శాఖ నుంచి పట్టణాభివృద్ధి శాఖకు బదిలీ అయ్యారు.రాష్ట్ర బ్యూరోక్రసీలో అగ్రస్థానంలో మార్పులు జరగనున్న తరుణంలో, జయేష్ రంజన్ అనుభవం , ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఆయనకున్న అవగాహన సీఎస్ పదవికి ఆయనను ముందు వరుసలో నిలబెడుతున్నాయి. అధికార వర్గాల్లో ఉన్న క్లీన్ ఇమేజ్, పాలనాపరమైన కొనసాగింపు దక్కుతుందన్న నమ్మకం అధికార వర్గాల్లో ఉంది. ప్రభుత్వం త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. జయేష్ రంజన్ కంటే సీనియర్లు శశాంక్ గోయల్ , అరవింద్ కుమార్ ఉన్నారు. అరవింద్ కుమార్ పై ఫార్ములా ఈ రేసు కేసు ఉంది. దాంతో ఆయన పేరు పరిశీలనలోకి తీసుకునే అవకాశం లేదు. మరో సీనియర్ అధికారి వికాస్ రాజ్ కూడా రేసులో ఉన్నారు. అయితే ప్రభుత్వ పెద్దలకు అన్నీ తానై వ్యవహిరంచే జయేష్ రంజన్ కే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లుగా భావిస్తున్నారు

# సీసీ కళ్లతో ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్ :** తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్? రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది నుంచే కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్? కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి సెంట్రలైజ్డ్? కంట్రోల్? రూమ్‌లో మోనిటర్? చేస్తుంటారు. సరిగ్గా ఇదే మాదిరి ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నామని కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. అయితే ఎన్నికలు ఒక్క రోజు మాత్రమే ఈ విధానం ఉంటుంది. కానీ 2 వారాల పాటు జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మూడు వారాలు నిర్వహించే థియరీ పరీక్షలు అన్ని రోజుల్లో సెంట్రలైజ్డ్? కంట్రోల్? రూమ్‌లో మోనిటర్? ఉంటుందని వివరించారు.గతేడాది కొన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలను ఇన్‌స్టాల్ చేయలేదని, ఈసారి అకడమిక్? క్యాలెండర్ మొదలైనప్పటి నుంచి సర్క్యులర్? జారీ చేసిటన్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల మేనేజ్?మెంట్?లు దీనిలో భాగస్వామ్యమయ్యాయని అన్నారు. కాలేజీల్లోని ఈ కెమెరాలను కంట్రోల్? రూమ్ సర్వర్‌తో అనుసంధానం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో 1440 సీసీ కెమెరాలు ఉన్నట్లు తెలిపారు. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ ల్యాబ్‌తో పాటు ప్రశ్న పత్రం ఓపెన్ చేసే గదుల్లో, మార్కులు వేసే ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానిటరింగ్‌కు కమాండ్? కంట్రోల్లో 100 మంది స్టాఫ్? ఉన్నారని ఆయన తెలిపారు. మొత్తం 36 స్క్రీన్లు



అందుబాటులో ఉండగా.. ఒక్కో స్క్రీన్‌కు ముగ్గురు స్టాఫ్‌లను కేటాయించామని అన్నారు.ప్రశ్న పత్రం ఓపెన్ చేసినప్పటి నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు వీరు నిరాటంకంగా మానిటరింగ్ చేస్తారని బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఈ ప్రక్రియలో ఏ సెంటర్లలో అయినా స్లిప్స్ వచ్చినట్లు గుర్తించినా, కాపీ కొడుతున్నట్లు మోనిటరింగ్‌లో తేలితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు ప్రతి జిల్లాలో డీఈసీ (డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ)కి సంబంధించిన ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిటింగ్? స్క్వాడ్స్ పూర్తిగా అందుబాటులో ఉంటారు. వీరి విధులను కూడా సీసీకెమెరాల ద్వారా మోనిటరింగ్ ఉంటుంది. మోనిటరింగ్‌కి ముందు స్పెల్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు సుమారు 968 సెంటర్లలో ఈ పరీక్ష ప్రక్రియ జరిగింది. ఈ మానిటరింగ్ సమయంలో ఏదైనా పరీక్షా కేంద్రం తప్పుజరిగినట్లు అధికారులు గుర్తిస్తే అప్పటి కప్పుడు ఇన్?స్పెక్షన్? టీమ్‌ను పంపించి, వారి రిపోర్టు ఆధారంగా అక్కడి ఎగ్జామినర్‌ను రీకాల్? చేస్తున్నామన్నారు. ఏదైనా కంప్లైంట్స్ వస్తే మాల్ ప్రాక్టీస్? కమిటీ అందరినీ రిఫల్ చేస్తుందని, పైగా సీసీ కెమెరాల ఫుటేజీ ఒక నెల రోజులపాటు ఉంటుందని వివరించారు. పరీక్షలు రాస్తున్న సమయంలో విద్యార్థులు కదిలిన ప్రతి సారీ ఓ గ్రీన్? లైట్ వెలుగుతుందని, దీంతో ఆ విద్యార్థిపై నిఘా పెట్టడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు.

## 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.

"2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నాం"

**కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి**

తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్‌ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు.

## నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

-మొదటిపేజీ తరువాయి

వారికి మాత్రమే అనుమతి : ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు.

నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు.

**మహిళల ఓటింగ్ ఎక్కువ**

46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.

**ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం**

రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఆశాభావం

-మొదటిపేజీ తరువాయి

మంచి ఓట్లు, సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. 2028లో రానున్న సాధారణ ఎన్నికల్లో సత్తా చాటి తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న కమలం పార్టీ, మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించింది. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు వంటి అనేక అంశాల్లో జాగ్రత్తపడిన బీజేపీ, పుర పోరులో మంచి ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీకి, కాంగ్రెస్‌కు మధ్యే ప్రధాన పోటీ ఉందని,



చాలా మున్సిపాలిటీలు తమ ఖాతాలో చేరడం ఖాయమని పలువురు నేతలు చెబుతున్నారు. పోలింగ్ శాతం పెరగడం తమకు బాగా కలిసి వస్తోందని కాషాయ శ్రేణులు లెక్కలు వేసుకుంటున్నాయి. అర్బన్ ప్రాంతాల్లో బీజేపీకి కొంత పట్టు ఉండటంతో పాటు ప్రభుత్వ వ్యతిరేకత కలిసొచ్చే అంశంగా కమలం నాయకులు అంచనాలు వేస్తున్నారు. విద్యావంతులు, మేధావులు, యువత, మహిళలు బీజేపీకే ఓటు వేశారని లెక్కలు వేసుకుంటున్నారు.

**ఉత్తర తెలంగాణలో 3 కార్పొరేషన్లపై గురి**

ఈసారి నగర కార్పొరేషన్లలోనూ కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల కార్పొరేషన్లను చూస్తుండగానే కైవసం చేసుకుంటామని ఘంటాపథంగా చెబుతోంది. మిగతా కార్పొరేషన్లలో అత్యధిక వార్డులను సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. గత పురపాలిక ఎన్నికల్లో 2 వేల 997 వార్డులకు గానూ, బీజేపీ 293 వార్డులు సొంతం చేసుకుంది. అమన్‌గల్, మక్తల్ మున్సిపాలిటీలపై కాషాయ జెండా ఎగురవేసి ఏకంగా మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను సాధించింది. నాడు బీజేపీకి ఉత్తర తెలంగాణ నుంచి ఒక్క ఎమ్మెల్యే లేని పరిస్థితి. ప్రస్తుతం మాత్రం ఉత్తర తెలంగాణ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ప్రాతినిథ్యం వహిస్తుండటంతో మరింత బలం చేకూరింది. ఇది బీజేపీకి బాగా కలిసొచ్చే అంశం.

**20 మున్సిపాలిటీల్లో పాగా!**

ఈసారి పురపోరులో ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం చెమటోడ్చారు. దాదాపు 15 నుంచి 20 మున్సిపాలిటీల్లో పాగా వేస్తామని కాషాయ శ్రేణులు పక్కాగా చెబుతున్నాయి. ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ కొన్ని ప్రాంతాల్లో సత్తా చాటుతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ ఈసారి ఎలాగైనా కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని విస్తృతంగా ప్రచారం చేశారు. రెండేళ్ల నుంచి ప్రభుత్వం నగరాలు, పట్టణాలకు నిధులు కేటాయించట్లేదని వ్యూహాత్మకంగా ప్రజల్లోకి వెళ్లారు. 66 డివిజన్లు ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధిక స్థానాలు అంటే 34 గెలిచి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రచారం నిర్వహించారు. బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి రూ.500 కోట్ల నిధులను తీసుకువస్తానని బండి సంజయ్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉండి, ప్రభుత్వంపై విమర్శలు చేయడం బీజేపీకి కలిసి వచ్చే అంశంగా మారనుంది.

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్ మేయర్ పీఠంపై ఎక్కువగా ఫోకస్ చేశారు. గత ఎన్నికల్లో 28 డివిజన్లు గెలిచి మేయర్ పీఠాన్ని కోల్పోయారు. 60 డివిజన్లు ఉన్న నిజామాబాద్‌లో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. మేయర్ పీఠాన్ని కచ్చితంగా దక్కించుకుంటామని బీజేపీ నాయకులు చెబుతున్నారు.

# గ్లాసుడు పాలు తాగితే సరిపడా కాల్షియం అందుతుందా?

చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రోజూ ఏదో ఒక సమయంలో గ్లాసుడు పాలు తాగుతుంటారు. శరీర పెరుగుదల, బలానికి పాలు ఎంతో దోహదపడతాయి. జీవనశైలి, ఆహార అలవాట్లు మారుతున్నప్పటికీ పాలు ఇప్పటికీ పోషకాహార జాబితాలో టాప్ స్థానంలో ఉంది. పాలు ఆరోగ్యానికి మేలు చేయస్తాయన్న సంగతి తెలిసిందే. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రోజూ ఏదో ఒక సమయంలో గ్లాసుడు పాలు తాగుతుంటారు. శరీర పెరుగుదల, బలానికి పాలు ఎంతో దోహదపడతాయి. జీవనశైలి, ఆహార అలవాట్లు మారుతున్నప్పటికీ పాలు ఇప్పటికీ పోషకాహార జాబితాలో టాప్ స్థానంలో ఉంది. ముఖ్యంగా ఎముకలు, దంతాల ఆరోగ్యం విషయానికి వస్తే మొదట గుర్తుకు వచ్చేది పాలు. కానీ ఇటీవలి కాలంలో కాల్షియం లోపానికి సంబంధించిన సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీని కారణంగా జనాలు తమ ఆహార అలవాట్లు గురించి మునుపటి కంటే ఎక్కువ అప్రమత్తంగా ఉంటున్నారు. లేడీ హార్డింగ్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ మాట్లాడుతూ.. ఒక గ్లాసు పాలు తాగడం వల్ల శరీరానికి మంచి మొత్తంలో కాల్షియం లభిస్తుందని, ఇది శరీరం సులభంగా గ్రహించడానికి తోడ్పడుతుందని చెప్పారు. పాలలోని విటమిన్ డి శరీరంలోని కాల్షియం మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అందుకే ఎముకలు, దంతాల బలానికి పాలు ప్రయోజనకరంగా ఉంటాయని చెబుతారు. కానీ ప్రతి ఒక్కరి శరీరంలో కాల్షియం అవసరం ఒకేలా ఉండదు. ఇది వయస్సు, లింగం, జీవనశైలి, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. శరీరంలో కాల్షియం తీవ్రంగా ఉంటే పాలు మాత్రమే తాగితే సరిపోదు. ఇలాంటి సందర్భాలలో పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, నువ్వులు, బాదం వంటి ఆహారాలను పాలతో పాటు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది శరీరానికి వివిధ వనరుల నుంచి కాల్షియం అందించడానికి సహాయపడుతుంది. మొత్తం మీద పాలు కాల్షియం లోపాన్ని అధిగమించడంలో సహాయపడతాయి. కానీ సమతుల్య ఆహారం లేకుండా కాల్షియం లోపాన్ని పూర్తిగా అధిగమించడం కష్టం. ఆరోగ్యవంతులైన పెద్దలు సాధారణంగా రోజుకు 2 గ్లాసులు లేదా 400 నుంచి 500 ఎశ్రీ పాలు తాగవచ్చు. ఇది రోజువారీ కాల్షియం అవసరాన్ని తీరుస్తుంది. పిల్లలు, గర్భిణీలు వారి అవసరాలకు అనుగుణంగా పాలతోపాటు ఇతర కాల్షియం అందించే ఆహారాలను తీసుకోవల్సి ఉంటుంది. లాక్టోస్ ఎలర్జీ ఉన్నవారు పాలు తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అవసరమైన దానికంటే ఎక్కువ పాలు తాగడం ప్రయోజనకరం కాదని మర్చిపోకూడదు. వీటన్నింటితో పాటు ప్రాసెస్ చేసిన ఆహారాలు, సోడా వినియోగాన్ని తగ్గించాలి.




# ఈ పండ్లు తింటే కడుపులో అసిడిటీ పెరుగుతుందట!

కొన్ని పండ్లు అతిగా తినడం వల్ల కలిగే సమస్యల్లో ఆమ్లత్వం ఒకటి. నిజానికి ఇదొక సాధారణ సమస్య. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. అయితే కొంతమంది ఆరోగ్యకరమైనవిగా భావించే పండ్లను తిలిసో తెలియక తినడం వల్ల చిక్కుల్లోపడతారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరగడానికి. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేస్తాయి. ఇందులో అతిగా తినడం వల్ల కలిగే సమస్యల్లో ఆమ్లత్వం ఒకటి. నిజానికి ఇదొక సాధారణ సమస్య. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. అయితే కొంతమంది ఆరోగ్యకరమైనవిగా భావించే పండ్లను తిలిసో తెలియక తినడం వల్ల చిక్కుల్లోపడతారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరగడానికి బదులుగా హాని పెరుగుతుంది. నారింజ: ఆమ్లత్వం ఉన్నవారు నారింజ పండ్లను నివారించాలి. ఇవి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు అయినప్పటికీ వాటిలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. నారింజ తినడం వల్ల గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతాయి.నిమ్మ: మీకు అసిడిటీ ఉంటే నిమ్మకాయను కూడా తీసుకోకూడదు. ఇందులో బలమైన గ్యాస్ట్రిక్ ఆమ్లం ఉంటుంది, ఇది ఆమ్లతను మరింత తీవ్రతరం చేస్తుంది, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తీసుకుంటే. పైనాపిల్: అసిడిటీ సమస్య ఉన్నవారు పైనాపిల్ కూడా తినకూడదు. హెల్త్‌లైన్ ప్రకారం ఇందులో సిట్రిక్ యాసిడ్, బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటాయి. ఇది కడుపు ఆమ్లాన్ని పెంచుతుంది. గుండెల్లో మంటను కలిగిస్తుంది.మామిడి: ఆయుర్వేదం ప్రకారం పచ్చి మామిడి తినడం కూడా తీవ్ర అమ్లత్వాన్ని కలిగిస్తుంది. ఇందులో సిట్రిక్, మాలిక్, ఆక్సాలిక్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి పిత్తాన్ని తీవ్రతరం చేస్తాయి. ఇది గుండెల్లో మంట, ఆమ్లత్వానికి దారితీస్తుంది. జామ: జామపండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వాటిలో గట్టి విత్తనాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అందువల్ల బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి అవి హానికరం. వీటి అజీర్ణం కారణంగా ఆమ్లతను మరింత తీవ్రతరం చేస్తాయి.ద్రాక్ష: ద్రాక్ష యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం. వీటిని తీసుకోవడం వల్ల పిత్తం పెరుగుతుంది. వీటిలో అధిక మొత్తంలో సిట్రిక్, టార్టారిక్ ఆమ్లాలు ఉంటాయి. ఈ ఆమ్లాలు కడుపు ఆమ్లాన్ని మరింత పెంచుతాయి. ముఖ్యంగా ఖాళీ కడుపుతో వీటిపి తీసుకుంటే గుండెల్లో మంట వస్తుంది.



# లివర్ ఇన్ఫెక్షన్ ఎంత ప్రమాదమా!



కాలేయం (లివర్) ఇన్ఫెక్షన్ అనేది ఒక తీవ్రమైన సమస్య.. దీనిని తేలికగా తీసుకోకూడదు. సకాలంలో చికిత్స అందించాలంటే దాని లక్షణాల గురించి ఖచ్చితమైన అవగాహనం కలిగి ఉండటం ముఖ్యం.. లివర్ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే.. పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది. మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి.. లివర్ రక్తాన్ని శుద్ధి చేయడం, ఆహారాన్ని శక్తిగా మార్చడం, పిత్తాన్ని ఉత్పత్తి చేయడం.. శరీరం నుండి విషాన్ని తొలగించడం వంటి అనేక విధులను నిర్వహిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ ? జీవక్రియను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియా లేదా పరాన్నజీవులు కాలేయంపై దాడి చేసినప్పుడు, ఇన్ఫెక్షన్ అభివృద్ధి చెందుతుంది. ఇవి హెపటైటిస్ వైరస్‌లు, కలుషితమైన ఆహారం లేదా నీరు, అధిక మద్యం సేవించడం, కొన్ని మందుల ప్రభావాలు, బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల సంభవించవచ్చు. రోగనిరోధక శక్తి బలహీనమైన వ్యక్తులు, ఇప్పటికే ఉన్న కాలేయ వ్యాధి ఉన్నవారు లేదా అసురక్షిత రక్తం లేదా ఏదైనా ఇంజెక్షన్ (జనిబజీటవ ఎనితీవఞబితినీనిబ ? అంటే సిరంజిలు, సూదులను ఒకరి కంటే ఎక్కువ మందికి తిరిగి ఉపయోగించడం) కు గురైన వారు కాలేయ ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. సరైన ఆహారం తీసుకోకపోవడం ? అనారోగ్యకరమైన జీవనశైలి కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్, ఊఆ డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ వివరిస్తూ.. కాలేయ ఇన్ఫెక్షన్ వివిధ రకాల లక్షణాలను కలిగిస్తుందని వివరించారు. సాధారణ లక్షణాలలో అధిక లేదా తేలికపాటి జ్వరం, నిరంతర అలసట, బలహీనత, ఆకలి లేకపోవడం ఉంటాయి. కొంతమందికి కుడి ఎగువ ఉదరంలో నొప్పి లేదా భారంగా అనిపించవచ్చు. కామెర్లు కూడా వస్తాయి.. చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం జాండిస్ వ్యాధి ప్రధాన లక్షణం.. అని తెలిపారు. ముదురు రంగు మూత్రం ? తేలికపాటి మలం కూడా కాలేయ సమస్యను సూచిస్తాయి. వికారం, వాంతులు, శరీర నొప్పులు కూడా గమనించవచ్చు. లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే లేదా అకస్మాత్తుగా తీవ్రమైతే, అవి తీవ్రమైన అనారోగ్యానికి సంకేతం కావచ్చు. ఈ సంకేతాలను విస్మరించకపోవడమే మంచిది. కాలేయ ఇన్ఫెక్షన్లను నివారించడానికి, మంచి పరిశుభ్రతను పాటించండి. కలుషితమైన నీరు, ఆహారాన్ని నివారించండి. ఎల్లప్పుడూ తాజా, శుభ్రమైన ఆహారాన్ని తినండి. మద్యం వినియోగాన్ని పరిమితం చేయండి లేదా మానేయండి.

# రాజ పోషకాలు రాగులు..

రాగి జావ ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్స్, కాల్షియం వంటి పోషకాలతో నిండి ఉంటుంది. ఇది శరీరానికి మంచి శక్తిని అందించి, ఎముకలను బలోపేతం చేస్తుంది. రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. కాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రోటీన్లతో కూడిన అత్యంత పోషకమైన తృణధాన్యం. అందుకే.. రాగి జావ తాగమని ఆయుర్వేద నిపుణులు చెబుతుంటారు. ఇది అత్యంత ఆరోగ్యకరమైన పౌష్టికాహారం.. రాగిజావ.. అద్భుతమైన శక్తిని ఇస్తుంది. అంతేకాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఎముకలను బలోపేతం చేస్తుంది.. బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది. ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండవచ్చు.. ముఖ్యంగా బలహీనంగా ఉన్నవారికి లేదా ఎక్కువ కష్టపడి పనిచేసేవారికి ఇది ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్.. రాగి జావ వంటకాలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడినవి. నేటి తరం ఆహారపు అలవాట్లలో ప్రోటీన్ కొరత సాధారణం అయిన నేపథ్యంలో, ఈ రాగి జావను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వలన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. రాగిలో పుష్కలంగా ఉండే ఫైబర్, కార్బోహైడ్రేట్స్, కాల్షియం సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది శరీరానికి తక్షణ శక్తినిచ్చి, ఎముకలను ఉక్కులా దృఢంగా మారుస్తుంది. రాగి జావ, మజ్జిగ రాగి జావలను తయారుచేసుకుని తాగవచ్చు.. ఈ రెండు రకాల జావలు పిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా తీసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి లేదా నీరసంగా, బలహీనంగా అనిపించేవారికి ఈ రాగి జావ ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఉదయం టిఫిన్ చేయలేని లేదా ఏమి చేయాలని తోచని సమయాల్లో ఈ రాగి జావను సులభంగా తయారుచేసుకుని తీసుకోవచ్చు. ఇది భోజనం సమయం వరకు ఆకలిని కూడా నియంత్రిస్తుంది.మొదటగా ఒక పెద్ద గిన్నెలో మూడు టేబుల్ స్పూన్ల రాగి పిండిని తీసుకుని, కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ పిండి ముద్దలు లేకుండా బాగా కలపాలి. ఆ తరువాత, మరో రెండు గ్లాసుల నీళ్లు కలిపి (మొత్తం మూడు గ్లాసుల నీళ్లు), పిండి పలుచగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్టవ్ మీద పెట్టి, జావ అడుగంటకుండా మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించాలి. మూడు నుండి నాలుగు నిమిషాల్లో జావ మరగడం ప్రారంభమవుతుంది. పైన వచ్చే నురుగును తీసివేయాలి. జావ కాస్త చిక్కబడే వరకు మూడు నుండి నాలుగు నిమిషాలు మరిగించి, ఐదారు సార్లు రోలింగ్ బాయిల్ అయిన తరువాత స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తరువాత ఇది మరింత చిక్కబడుతుంది. రాగి జావను పలు రకాలుగా తయారు చేసుకోవచ్చు.. స్వీట్ లేదా స్వీట్ లేకుండా తయారు చేసుకోవచ్చు.. కొంచెం బెల్లం లేదా ఉప్పు ఇంకా పాలు లేదా మజ్జిగ కలుపుకుని తాగవచ్చు.. ఈ మజ్జిగ జావను ఉల్లిపాయ కాంబినేషన్ తో తీసుకుంటే చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రెండు రకాల రాగి జావలు కేవలం టేస్టీగా ఉండడమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నీరసం, బలహీనత వంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా వీటిని తమ డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు..



ధర్మఘంట

# మూసీ భూసేకరణ ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్ :** మూసీ నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కీలక ప్రాజెక్టు చేపడుతున్న తెలంగాణ సర్కార్.. దానికి సంబంధించి కీలక చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అతి ముఖ్యమైన భూసేకరణ ప్రక్రియనుప్రారంభించింది. 50 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు చేపట్టింది. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కార్.. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొంది. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపింది.మూసీ సుందరీకరణ కోసం కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్‌డేట్‌ను అధికారులు వెల్లడించారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలోనే మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు భూసేకరణ కోసం.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కీలక ప్రకటన చేసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారు ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. నిర్ణీత గడువులో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఫేజ్ ౦1 కింద.. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మొత్తం 9.2 కిలోమీటర్ల మేర భూ సేకరణ చేయనున్నారు. ఫేజ్ ౦2 లో భాగంగా ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల భూమిని సేకరించనున్నారు. హైదరాబాద్ జిల్లా గోల్కొండ మండలం.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో ఉన్న భూముల సేకరణ కోసం తాజాగా ఎంఆర్‌డీసీఎల్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించేందుకు అధికారులు

చర్యలు చేపట్టారు.మార్కెట్ విలువ ఆధారంగా భూమిని ఇచ్చే



యజమానులకు పరిహారం ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగానే వారి భూమి పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. ఇక అభ్యంతరాల కోసం గడువు ప్రకటించిన ప్రభుత్వం.. ఆలోగా ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఆయా భూముల సర్వే నంబర్లు.. గ్రామాల వారీగా పూర్తి లిస్ట్‌ను విడుదల చేసింది.భూ సేకరణ చట్టం-2013 నిబంధనల ప్రకారం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను చేపట్టనుంది. మొత్తం 4 జిల్లాల పరిధిలో భూసేకరణ చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసీ డెవలప్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పరిధిలో.. 14 మండలాల్లోని మొత్తం 46 గ్రామాల్లో పలు దశల వారీగా మూసీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు

# మంచిర్యాల జిల్లాలో కొర్రమీను క్లస్టర్

**అదిలాబాద్ :** తెలంగాణలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మంచిర్యాల జిల్లాలో ఈ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. దాంతో పాటుగా హైదరాబాద్ నగరంలో అతిపెద్ద హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి.తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటుగా నాలుగు పట్టణాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు సాయం చేస్తామంది. ఈ మేరకు లోక్‌సభలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన ఆయన ప్రధాన మంత్రి మత్స్య యోజన కింద తెలంగాణలో రూ.196.80 కోట్ల విలువైన ప్రతి పాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో అత్యాధునిక హోల్‌సేల్ చేపల మార్కెట్, మంచిర్యాల జిల్లాలో కొర్రమీను ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుఇక రాష్ట్రంలోని మరో నాలుగు పట్టణాల్లో హెల్తీ అండ్ హైజీనిక్ ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి ప్రతాప రావు జాదవ్ ప్రకటించారు. బీఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ శివారు నార్సింగి, వరంగల్, నల్లగొండ, సిద్దిపేటలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పత్తి రైతుల కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను కూడా పెంచినట్లు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా వెల్లడించారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితిని



పెంచే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వెల్లడించారు.కాగా, హైదరాబాద్ నగరంలో అతిపెద్ద చేపల మార్కెట్, మంచిర్యాలలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయటం ద్వారా తక్కువ ధరకే చేపల లభించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని చెరువులతో పాటు ఏపీ సముద్రతీరం నుంచి ఎక్కువగా చేపలు వస్తుంటాయి. అయితే సుదూర ప్రాంతాల నుంచి చేపలు దిగుమతి చేసుకుంటుం డటం వల్ల చేపల ధరలు ఎక్కువగా ఉంటున్నారు. అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్లు అందుబాటులోకి వస్తే భోజన ప్రియులకు తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి

# సెంటిమెంట్ అస్త్రంగా మార్చుకున్న బీఆర్ఎస్

**నిజామాబాద్ :** తెలంగాణలో జిల్లాల పునర్విభజనపై వేస్తామని ప్రకటించిన జుడీషియల్ కమిషన్ ప్రకటన అధికార పక్షానికి ఒక రకంగా సెల్ఫ్ గోల్‌గా మారింది. అశాస్త్రీయంగా ఏర్పడిన జిల్లాలను రేషనలైజేషన్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పుడే, విపక్షాలకు ఒక బలమైన రాజకీయ అస్త్రం దొరికింది. ముఖ్యంగా భూపాలపల్లి వంటి జిల్లాల రద్దుపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా, ప్రభుత్వం చాలా కాలం పాటు మౌనం వహించడం వ్యూహాత్మక తప్పిదంగా మారింది. రద్దు ఉండదని ఇప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటిస్తున్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిందన్నది విశ్లేషకుల అభిప్రాయం.జిల్లాలను మార్పు చేసేందుకు కమిటీ వేస్తామని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే, బీఆర్ఎస్ దీన్ని ఒక సెంటిమెంట్ అస్త్రంగా మలుచుకుంది. మేము తెచ్చిన జిల్లాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది అంటూ ప్రజల్లో భావోద్వేగాల రాజకీయం చేయడంలో గులాబీ దళం సఫలమైంది. భూపాలపల్లి వంటి సున్నితమైన ప్రాంతాల్లో ఈ ప్రచారం క్షేత్రస్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. ప్రజల్లో సెంటిమెంట్ గూడుకట్టుకున్న తర్వాత ఇప్పుడు జిల్లాల రద్దు ఉండదు అని ప్రకటించడం, "నష్టం జరిగిన తర్వాత మేల్కొనడం లాంటిదేనని భావిస్తున్నారు. అసలు ఉనికిలో లేని సికింద్రాబాద్ జిల్లా గురించి కూడా ప్రచారం జరిగిందంటే, ప్రభుత్వం తన

విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎంతటి వైఫల్యాన్ని మూటగట్టుకుందో అర్థమవుతోందన్న నిరాశ కాంగ్రెస్ క్యాడర్‌లో కనిపిస్తోంది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గతంలో జిల్లాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని, దానిపై అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. ఈ అస్పష్టతే విపక్షాలకు వరంగా మారింది. ఏ జిల్లాను రద్దు చేస్తారో లేదా వేటిని విలీనం చేస్తారో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల సామాన్య ప్రజల్లో అనుమానాలు తలెత్తాయి. ఇప్పుడు రద్దు చేయబో



మని చెబుతున్నా, భవిష్యత్తులో అడ్మినిస్ట్రేటివ్ రేషనలైజేషన్ పేరుతో మార్పులు చేస్తారేమో అన్న భయం ప్రజల్లో పూర్తిగా తొలగిపోలేదు. ప్రభుత్వ వైఖరిలో ఉన్న ఈ సందిగ్ధత భవిష్యత్తులో పాలనాపరమైన ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉందిఏదైనా ఒక సున్నితమైన అంశంపై సోషల్ మీడియాలో, క్షేత్రస్థాయిలో తప్పుబట్టే ప్రచారం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడం అతిపెద్ద లోపం. సమస్య జటిలమై, ప్రజల సెంటిమెంట్‌తో ముడిపడినప్పుడు ఇచ్చే వివరణలు అపరాధ రుసుము చెల్లించినట్టుగా ఉంటా యి తప్ప, పూర్తిస్థాయి భరోసాను ఇవ్వలేవు. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ జిల్లాల అంశం ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఇప్పుడు నాలిక కరుచుకుని వెనక్కి తగ్గుతోందనే సంకేతాలు వెళ్తున్నాయి. బీఆర్ఎస్ చేసిన సెంటిమెంట్ రాజకీయం ఎంత మేర ప్రజల్లో ప్రభావం చూపుతుందన్నదానిపై మున్సిపల్ ఫలితాల్లో మార్పులు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## స్పోర్ట్స్ హ్యాకథాన్ పోస్టర్‌ను అవిష్కరించిన మంత్రి శ్రీహరి

**హైదరాబాద్ :** క్రీడలు,సాంకేతికతతో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అతిపెద్ద స్పోర్ట్స్ హ్యాకథాన్ కు హైదరాబాద్ వేదిక కాబోతోందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. మార్చి 28,29 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియం వేదికగా 24 గంటల పాటు నిరంతరాయంగా ఈ కార్యక్రమం జరగనుందని మంత్రి వెల్లడించారు..స్పోర్ట్స్ హ్యాకథాన్ పోస్టర్ ను మంత్రి అవిష్కరించారు...లైవ్‌లో ఆటలు ఆడుతునే సమస్యలను గుర్తించడానికి టెక్నాలజీతో ఉపయోడపడుతుందన్నారు...10,000 మంది ఇన్నోవేటర్లతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా స్పోర్ట్స్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. సాధారణంగా హ్యాకథాన్‌లు నాలుగు గోడల మధ్య కంప్యూటర్ల ముందు జరుగుతాయి. ఈ హ్యాకథాన్ స్టేడియంలో ప్లేయర్స్ లైవ్‌లో క్రికెట్, స్విమ్మింగ్, కబడ్డీ వంటి దాదాపు 25 రకాల క్రీడలు ఆడుతుండగా.. ఇన్నోవేటర్లు ఆ ఆటల్లో ఎదురయ్యే సమస్యలను గమనించి వాటికి అక్కడికక్కడే సాంకేతిక పరిష్కారాలను ఆలోచిస్తారు. గతంలో కెనడా వంటి దేశాల్లో క్లోజ్డ్ లెవల్‌లో ఇలాంటి ప్రయత్నాలు జరిగినా, స్టేడియంలో లైవ్ గేమ్స్‌తో ఇంత భారీ ఎత్తున జరగడం ఇదే తొలిసారి అని మంత్రి తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి సుమారు 10,000 మంది విద్యార్థులు, ఇన్నోవేటర్లను ఎంపిక చేయనున్నారు. స్థానిక ఆవిష్కర్తలతో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు కూడా ఇందులో పాల్గొనున్నారు. దాదాపు 2,000 నుంచి 2,500 కొత్త ఆవిష్కరణలు ఈ హ్యాకథాన్ ద్వారా కొత్త వారు వస్తారని తెలిపారు.. ఇందులో కనీసం 15% విజయవంతమైనా క్రీడా రంగానికి అది గొప్ప మేలు చేస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేవలం టెక్నాలజీ మాత్రమే కాకుండా, గతంలో ఆయా క్రీడల్లో రాణించిన సీనియర్ ప్లేయర్స్ కూడా పాల్గొంటారు. వారు తమ కెరీర్‌లో ఎదుర్కొన్న చేదు అనుభవాలను, సమస్యలను ఇన్నోవేటర్లతో పంచుకుంటారు. తద్వారా ప్రాక్టికల్‌గా పనికొచ్చే పరిష్కారాలు రూపొందుతాయని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ తరపున ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని, గచ్చిబౌలి వేదికగా సరికొత్త టెక్నాలజీ ప్రపంచానికి పరిచయం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## భారత్ గౌరవ్ రైలు ద్వారా ఏప్రిల్‌లో కాశ్మీర్, వైష్ణో దేవి యాత్రలు

**హైదరాబాద్ :** ఏప్రిల్ మాసంలో ప్రత్యేక భారత్ గౌరవ్ రైలు ద్వారా కుటుంబ విహారానికి వెళ్లే వారికి కాశ్మీర్ హాలిడే స్పెషల్, అన్ని వయసుల వారితో పాటు ప్రత్యేకంగా ఆధ్యాత్మిక చింతనలో గడిపే వృద్ధులకు వైష్ణో దేవి యాత్రలను ప్రవేశపెడుతున్నామని సౌత్ స్టార్ రైలు ప్రోడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ తెలియజేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ టూర్ ఆపరేటింగ్ హెడ్ రమేష్ అయ్యంగార్లతో కలిసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా యాత్రల వివరాలు తెలియజేస్తూ ఏప్రిల్ 11న ప్రారంభం కానున్న కాశ్మీర్ హాలిడే స్పెషల్ వైష్ణో దేవి యాత్ర రైలు లో ప్రయాణించే వారికి అన్ని రకాల సౌకర్యాలతో పాటు, లగేజ్ మెయింటెనెన్స్, సెక్యూరిటీ, మెడికల్ ఫెసిలిటీ అన్ని రకాల ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తమ యాత్ర బుకింగ్ ఐ ఆర్ సి టి సి ద్వారా అందుబాటులో లేదు అని అన్నారు. ఇది పూర్తిగా భారత మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సౌత్ స్టార్ రైలు టూరిజం ద్వారా నిర్వహించబడుతుంది అని అన్నారు.యాత్ర సీట్లు బుక్ చేసుకోవడానికి తమ నెంబరు 9355021516 లో లేక తమ వెబ్సైట్ లిలిలి.బినీబీతీబితిఎవబ.తిని లో లేక బేగంపేట్ లోని టూరిజం ప్లాజా లోని తమ ఆఫీసులో నేరుగా సంప్రదించడం ద్వారా పొందవచ్చు అన్నారు. ఈ యాత్ర బుకింగ్ రేట్లు 33% సబ్సిడీ ఇచ్చిన తర్వాత నిర్ణయించబడ్డ రేట్లు అని తెలిపారు..

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు:

**కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు**

**ప్రజలు సహకరించాలని టౌన్ ఏసీపీ వెంకటస్వామి విజ్ఞప్తి**

**కరీంనగర్ :** కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు మరియు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.?దారి మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి.?జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు: జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.?కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు: నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు తెలంగాణ చౌక్, రామ్ నగర్, పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్, అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు.?ఏసీపీ విజ్ఞప్తి:ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. ఎమర్జెన్సీ వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలు పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికై జిల్లా కలెక్టర్ సమీక్ష

**సిద్దిపేట :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికై అన్ని మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ఈ విద్య సంవత్సరం లో వచ్చే ఫలితాల ఆధారంగానే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు చేరతారని ప్రతి మండలంలో ఒక ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారీ శ్రీనివాస్ రెడ్డి ను ఆదేశించారు.రాబోయే 10 వ తరగతి విద్యార్థుల బాగా చదివించాలని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రత్యేక తరగతులు మరియు స్టడీ హవర్ లో విద్యార్థులకు దగ్గరుండి సబ్జెక్ట్ గూర్చి అవగాహన మరియు సులభంగా ఎలా చదవాలో మెలకువలు నేర్పించాలని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ తీసుకుని చదివించాలని తెలిపారు.ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ సరిపోయే విధంగా వండి రుచికరంగా వండి విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో సైతం మెను పాటించాలని, కొలత ప్రకారం అన్నం, కూరగాయలు చెయ్యాలని ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ వేగం పెంచాలని ఆదాయ, కుల జారీలో ఆలస్యం అవుతున్నం దున విద్యార్థుల పత్రాలు వెంటనే జారీ చెయ్యాలని తహసిల్దార్ లను ఫోన్ ద్వారా ఆదేశించారు. మీ సేవ సెంటర్ లో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలకు అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ డి ఎం. ఆనంద్ కి ఫోన్ ద్వారా ఆదేశించారు.

## నంది హిల్స్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**పలు సమస్యలు గుర్తింపు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి :** వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిగురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ 30 వ వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నడక సాగించారునంది హిల్స్ పార్కులో నిర్మిస్తున్న సామూహిక భవన నిర్మాణ పనులను పరిశీలించారు .టిఎంఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలోని రోడ్ల వెంట నడక సాగించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.కరెంటు స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటు, మురికి కాలువలను నిర్మాణం లాంటి మౌలిక సదుపా యాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.వనపర్తి లో రాజకీయాలకి అతీతంగా అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయని, పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### తగ్గిన బంగారం ధరలు



ధర గురువారం భారీగా తగ్గింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఇవాళ 24 క్యారెట్ల 10గ్రాముల పసిడి ధర రూ. 1,200 తగ్గి రూ.1,58,400కు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల గోల్డ్ రేటు రూ.1,100 తగ్గి రూ.1,45,200వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధరల్లో ఎలాంటి మార్పులేదు. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.3లక్షలుగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో ధరల్లో స్వల్ప తేడాలున్నాయి.గత నెలలో రికార్డ్ గరిష్ఠాలను తాకిన బంగారం, వెండి రేట్లు వెనక్కి దిగివచ్చిన సంగతి తెలిసిందే. అయితే, మళ్లీ ఇప్పుడు వరుసగా పెరుగుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. అయినప్పటికీ కూడా ఆల్ టైమ్ హై స్థాయి కన్నా దాదాపు రూ.20 వేల తక్కువగానే ఉన్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. కొనుగోలు చేసేందుకు ఇది సరైన సమయంగా చెబుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులతో బంగారంలో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య పెరుగుతోందని, పసిడి రేట్లు మరింత పెరగుతాయని అంచనా వేస్తున్నారు. ఓవైపు బంగారం ధరలు పెరుగుతూ ఆందోళన కలిగిస్తున్న తరుణంలో వెండి స్వల్ప ఊరట కల్పించింది. వరుసగా రెండో రోజూ ఎలాంటి మార్పు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.3,00,000 మార్క్ వద్దే స్థిరంగా ట్రేడవుతోంది.

### ఉద్యోగులకు గూగుల్ ఊహించని షాక్



టెక్నాలజీ రంగంలో ప్రస్తుతం అధికంగా వినిపిస్తున్న మాట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). అన్ని రంగాల్లోనూ శరవేగంగా విస్తరిస్తోంది. ఏఐని అందిపుచ్చుకునేందుకు చాలా కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. వ్యయ నియంత్రణ, టెక్నాలజీ అప్‌గ్రేడ్ పేరుతో ఉద్యోగుల్లో కోత పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ షాకింగ్ ప్రకటన చేసింది. గూగుల్ తన ఉద్యోగులకు ఒక ఆఫర్ ఇచ్చింది. కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేని వారు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి వెళ్లిపోవాలని సూచించింది. వారికి వాలంటరీ రిటైర్మెంట్ ప్యాకేజీని ఆఫర్ చేసింది. ఈ మేరకు గూగుల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ పేర్కొన్నట్లు చెబుతూ బిజినెస్ ఇన్‌సైడర్ ఓ కథనం ప్రచురించింది. గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్ లోని కొందరు ఉద్యోగులకు ఈ స్వచ్ఛంద నిష్క్రమణ ప్యాకేజీ వర్తిస్తుందని కథనం పేర్కొంది. గూగుల్ కంపెనీలోని జీబీఓ యూనిట్ సంస్థ ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన ప్రకటనలు, గ్లోబల్ రెవెన్యూ గ్రోత్ ను పర్యవేక్షిస్తుంది. 2025 సంవత్సరానికి గూగుల్ పేరెంట్ కంపెనీ ఆల్ఫాబెట్ రెవెన్యూ 400 బిలియన్ డాలర్లుగా ఉంది. 2026ను మెరుగ్గా ఆరంభించింది. అయినప్పటికీ ఏఐ పరిధిని విస్తరించాలనే వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఏఐని అందిపుచ్చుకునే వారినే కంపెనీ కోరుకుంటున్నట్లు షిండ్లర్ పేర్కొన్నట్లు కథనం వెల్లడించింది. అమెరికాలోని కస్టమర్ సేల్స్ టీమ్స్, కస్టమర్ ఫేసింగ్ పొజిషన్స్ ఉద్యోగులకు ఈ ప్యాకేజీ వర్తించదని ఆయన తెలిపారు.

# నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 19.43 లక్షల కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఫిబ్రవరి 10 నాటికి రూ. 19.43 లక్షల కోట్లకు పైగా వసూలైనట్లు ఆదాయ పన్ను విభాగం బుధవారం తెలిపింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇవి 9.4 శాతం వృద్ధి చెందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ మంది పన్నులు సరిగ్గా చెల్లించడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు పెరగడం వల్లనే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని ఆదాయ పన్ను విభాగం పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ బుధవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు 14.51 శాతం పెరిగి రూ. 8.90 లక్షల కోట్లకు చేరుకోగా, వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ్‌లు) సహా కార్పొరేటేయేతర సంస్థల నుంచి వచ్చే పన్నులు 5.91 శాతం పెరిగి రూ. 10.03 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సెక్యూరిటీ లావాదేవీల పన్ను వసూళు రూ. 50,279 కోట్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో పన్ను రీఫండ్లు 18.82 శాతం తగ్గి రూ. 3.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. రిఫండ్‌ల సర్దుబాటు చేయడానికి ముందు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఫిబ్రవరి 10 నాటికి 4.09 శాతం పెరిగి రూ. 22.78 లక్షల కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సవరించిన అంచనాలలో ప్రభుత్వం ప్రత్యక్ష పన్ను వసూళ్లను రూ.24.84 లక్షల కోట్లుగా అంచనా వేసింది.

# అమెరికా - వెనెజువెలా నుంచి మరింత చమురు!



అమెరికా, వెనెజువెలా నుంచి ముడిచమురు కొనుగోళ్లు పెంచడాన్ని పరిశీలించాల్సిందిగా ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వరంగ రిఫైనరీ సంస్థలను ప్రభుత్వం కోరింది. తమతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా చమురు కొనుగోలు చేయడాన్ని భారత్ నిలిపి వేయనుందని అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, టెండర్ల ద్వారా స్పాట్ మార్కెట్ నుంచి చమురు కొనుగోలు చేసే సమయంలో అమెరికా గ్రేడ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కోరినట్లు రిఫైనరీ వర్గాలు తెలిపాయి. వెనెజువెలా ముడిచమురు విషయంలోనూ ప్రభుత్వం ఇటువంటి సూచనే చేసినట్లు వెల్లడించాయి. రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇంధన భద్రతకు ప్రాధాన్యమిస్తామని, దేశ అవసరాలకు అనుగుణంగా అవకాశం ఉన్న చోట కొనుగోలు చేస్తామనే మనదేశం వెల్లడించింది. అమెరికా, వెనెజువెలా చమురు కొనుగోళ్ల విషయంలో భారత రిఫైనరీలకు పరిమితులు ఉన్నాయి. అమెరికా చమురు గ్రేడ్‌లలో తక్కువ గంధకం (సల్ఫర్) ఉంటుంది. అయితే భారత రిఫైనరీలు తమ యూనిట్లను మధ్యరకం చమురును శుద్ధి చేసేందుకు వీలుగా ఏర్పాటు చేశాయి. అందువల్ల అమెరికా చమురు ఎంతవరకు సరిపోతుందో చూడాల్సిందే. దీంతోపాటు చమురు రవాణా ఖర్చులూ అధికమవుతాయి. పశ్చిమ ఆఫ్రికా, కజకిస్థాన్ నుంచి అయితే ఖర్చు తగ్గుతుంది. వెనెజువెలా ముడిచమురు నిల్వలను విక్రయించడంపై అమెరికా దృష్టి పెట్టింది. మనదేశం నుంచి ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం రిఫైనరీలు ఇటీవల 4 మిలియన్ బ్యారెళ్ల వెనెజువెలా ముడిచమురును దిగుమతి చేసుకున్నాయని సమాచారం.

# ఐపీఎల్‌కు ఎన్నికల సెగ.. 19వ సీజన్ షెడ్యూల్ అలస్యం..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ వేలం ముగిసి రెండు నెలలు కావొస్తోంది. మామూలుగా అయితే ఈ లోపే షెడ్యూల్ విడుదలవ్వాలి. కానీ, బీసీసీఐగానీ, ఐపీఎల్ పాలకమండలి గానీ ఐపీఎల్ షెడ్యూల్ గురించి ఒక్క ప్రకటన చేయలేదు. ఆనవాయితీ ప్రకారం మార్చి మే నెల మధ్యలో మెగా టోర్నీ జరుగనుందని సమాచారం. కానీ, షెడ్యూల్‌పై బీసీసీఐ మౌనం దాల్చడం వెనుక కారణముందని తెలుస్తోంది. ఎన్నికల నేపథ్యంలోనే షెడ్యూల్‌పై ప్రకటన ఆలస్యం అవుతోందని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. చూస్తుంటే ఐపీఎల్‌కు కూడా అసెంబ్లీ ఎన్నికల సెగ తాకినట్టు అనిపిస్తోంది. నిరుడు డిసెంబర్ 16న అబుధాబీలో 19వ సీజన్ వేలం ముగిసింది. కానీ, ఇప్పటికీ షెడ్యూల్‌పై స్పష్టత లేదు. గత సీజన్ మాదిరిగానే మార్చిలోనే సీజన్ ఆరంభం అవుతుందని టాక్. మార్చి 26 నుంచి మే 31 వరకూ టోర్నీ నిర్వహించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ లెక్కన చూస్తే మెగా టోర్నీ ఆరంభానికి ఇంకో 45 రోజులు ఉన్నాయంతే.

అయితే.. త్వరలోనే బెంగాల్, తమిళనాడు, అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. దాంతో.. ఆయా రాష్ట్రాల్లో పోలీసులంతా ఎన్నికల విధుల్లో బిజీగా ఉండే అవకాశముంది. అందుకే.. ఐపీఎల్ ఆలస్యమయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదే విషయమై 'ఇన్‌సైడ్ స్పోర్ట్' ప్రతినిధి ఒకరు బీసీసీఐ అధికారులను సంప్రదించగా.. అవునని చెప్పారు.

'ఎన్నికల నేపథ్యంలోనే ఐపీఎల్ షెడ్యూల్ విడుదల చేయడం లేదు. ఒకవేళ ఎన్నికల తేదీ, కౌంటింగ్ తేదీన మ్యాచ్‌లు ఉంటే వేదికను మార్చడం పెద్ద తలనొప్పి. ఎందుకంటే.. పోలీసులంతా ఎన్నిక విధుల్లో నిమగ్నమవుతారు. అప్పుడు స్టేడియాల వద్ద ఆటగాళ్లకు రాష్ట్ర పోలీసులు భద్రత కల్పించలేరు. కాబట్టి.. అధికారులతో మాట్లాడుతూ ఉన్నాం. వారి నుంచి ఎన్నికల తేదీలపై స్పష్టత వచ్చాక ఐపీఎల్ షెడ్యూల్ ప్రకటిస్తాం అని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఒకవేళ ఎన్నికలు ఆలస్యమైతే.. రెండు విడతలుగా ఐపీఎల్ నిర్వహించడంపై ఆలోచిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. పద్దెనిమిదో సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఛాంపియన్‌గా అవతరించిన విషయం తెలిసిందే.

### 105 రన్స్ తేడాతో శ్రీలంక విజయం



పల్లకెలి: టీ20 వలర్డ్‌కప్‌లో రెండో విక్టరీ నమోదు చేసింది శ్రీలంక. ఇవాళ ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో 105 రన్స్ తేడాతో ఆ జట్టు విజయం సాధించింది. గ్రూప్ బీలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో తొలుత శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 225 రన్స్ చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఒమన్ 9 వికెట్లు కోల్పోయి కేవలం 120 రన్స్ మాత్రమే చేయగలిగింది. ఒమన్ బ్యాటర్లలో నదీమ్ 53, వాసిమ్ అలీ 27 రన్స్ చేశారు. లంక బౌలర్లలో దుశమంత చమీరా, మహేశ్ తీక్షణ చెరి రెండేసి వికెట్లు తీసుకున్నారు. శ్రీలంక బ్యాటర్లలో శనక, పవన్ రత్ననాయకే, కుశాల్ మెండిస్ హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. దీంతో శ్రీలంక భారీ స్కోరు చేసింది. మెండిస్ 45 బంతుల్లో 61 రన్స్, శనక 20 బంతుల్లో 50, రత్ననాయకే 28 బంతుల్లో 60 రన్స్ చేశారు.

## స్పోర్ట్స్

### మొన్న ఏమో ఇంగ్లండ్‌ను గడగడలాడించారు.. ఇప్పుడేమో ఇటలీ ముందు..!



టీ20 వరల్డ్‌కప్ 2026లో రెండు రోజుల కిందట పటిష్టమైన ఇంగ్లండ్‌ను ఓడించినంత పని చేసిన పసికూన నేపాల్, ఇవాళ (ఫిబ్రవరి 12) వారి కంటే చిన్న జట్టైన ఇటలీ ముందు తేలిపోయింది. మొన్న తన మెరుపు బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లను గడగడలాడించిన లోకేశ్ బామ్.. ఇవాళ ఇటలీ బౌలర్ల ముందు తస్సుమన్నాడు. లోకేశ్‌తో పాటు ఏ ఒక్క ఆటగాడు కూడా సత్తా చాటలేకపోవడంతో ఇటలీతో మ్యాచ్‌లో నేపాల్ 19.3 ఓవర్లలో 123 పరుగులకే ఆలౌటైంది. 27 పరుగులు చేసిన ఆరిఫ్ షేక్ టాప్ స్కోరర్‌గా నిలువగా.. ఆసిఫ్ షేక్ (20), కెప్టెన్ రోహిత్ పౌడెల్ (23), దీపేంద్ర సింగ్ ఎయిరీ (17), కరణ్ కేసి (18 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగిలిన ఆటగాళ్లలో కుషాల్ భుర్టెల్, సందీప్ లామిచ్చేన్ చెరో 5, లోకేశ్ బామ్, గుల్షన్ ఝూ తలో 3, నందన్ యాదవ్ మరియు లలిత్ రాజ్‌బంశీ డకౌట్లయ్యారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇటలీ అన్ని విభాగాల్లో నేపాల్‌ను కట్టడి చేసింది. ముఖ్యంగా బౌలర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. స్పిన్నర్లు క్రిషన్ కలుగమగే (4-0-18-3), బెన్ మనెన్టి (4-0-9-2), స్మట్స్ (4-0-22-1) నేపాల్ ఆటగాళ్లకు చుక్కలు చూపించారు. పేసర్లు అలీ హసన్, జస్ప్రీత్ సింగ్ తలో వికెట్ తీసి నేపాల్‌ను దెబ్బేశారు.



## టాలీవుడ్‌లో మరో రూరల్ కామెడీ డ్రామా.. ‘మెన్షన్ హౌస్ మల్లేష్’ టీజర్ అదిరింది!

టాలీవుడ్‌లో ప్రస్తుతం రూరల్ బ్యాక్‌డ్రాప్ కామెడీ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడూ అదే కోవలో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న చిత్రం ‘మెన్షన్ హౌస్ మల్లేష్’. శ్రీనాథ్ మాగంటి హీరోగా, బాల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ టీజర్ చూస్తుంటే.. ‘శంకరమ్మ టెంట్ హౌస్’ నడుపుకుంటున్న కథానాయకుడు (శ్రీనాథ్ మాగంటి) పెళ్లి జరుగగా.. శోభనం రోజు రాత్రి పెళ్లి కూతురు సడన్ షాక్ ఇస్తుంది. మరి పెళ్లి కూతురు ఇచ్చిన షాక్ ఏంటి. ఈ షాక్ తిన్న మన హీరో ఏం చేశాడు అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రం మార్చి 06 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈచిత్రంలో శ్రీనాథ్ మాగంటితో పాటు, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. మురళీధర్ గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి వంటి సీనియర్ ఆర్టిస్టులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అమ్మ ముత్తు సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఎడిటింగ్ బాధ్యతలను గ్యారీ బి.హెచ్ నిర్వహించారు.

## మర్డర్ మిస్టరీతో వస్తున్న శ్రీవిష్ణు.. రాజమౌళి చేతుల మీదుగా ‘మృత్యుంజయ్’ టీజర్ లాంచ్



టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘మృత్యుంజయ్’. ఈ చిత్రం ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ గ్రిప్పింగ్ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. ఒక సస్పెన్స్‌తో కూడిన మర్డర్ కేసును ఛేదించే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా శ్రీవిష్ణు ఈ చిత్రంలో కనిపించనుండగా, అందరూ ప్రమాదంగా భావించే ఒక ఘటన వెనుక ఉన్న నిజాన్ని హీరో ఎలా వెలికితీశారనే ఉత్కంఠభరితమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. సుకుమార్ శిష్యుడు హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో, శ్రీవిష్ణు సరసన ‘సామజవరగమన’ ఫేమ్ రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలవగా, లైట్ బాక్స్ మీడియా మరియు పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## నేను కేవలం బొమ్మను కాదు..

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా భారతీయ సినిమాల్లో స్టార్ హీరోయిన్‌గా వెలుగుతున్న సమయంలోనే ఆమె తీసుకున్న ఒక సాహసోపేత నిర్ణయం ఇప్పుడు మళ్ళీ చర్చనీయాంశమైంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక తన హాలీవుడ్ ప్రయాణంలోని కష్టనష్టాలను పంచుకున్నారు. ప్రియాంక మాట్లాడుతూ.. ”30 ఏళ్ల వయసులో కెరీర్‌ను మళ్ళీ మొదటి నుంచి ప్రారంభించడం చాలా భయంకరమైన విషయం. అప్పటికే నేను భారతదేశంలో ఆర్థికంగా స్థిరపడ్డాను, స్టార్‌డమ్ ఉంది. కానీ వాటన్నింటినీ వదులుకుని అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నాను” అని తెలిపారు. 2015లో ‘మేరీ కోమ్’, ‘బాజీరావ్ మస్తానీ’ వంటి సూపర్ హిట్ సినిమాలతో పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఆమె హాలీవుడ్‌కు వెళ్లడం గమనార్హం. అక్కడ ముందుగా సింగర్‌గా అడుగుపెట్టినా, ఆ తర్వాత ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. గ్లోబల్ స్టార్‌గా ఎదిగి.. హాలీవుడ్‌లో తనను ఎదుర్కొన్న మూస పద్ధతులు గురించి ప్రియాంక ఆసక్తికర విషయాలు చెప్పారు. ”నేను మీటింగ్స్‌కు వెళ్ళినప్పుడు ‘నువ్వు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నావు’ అనేవారు. భారతీయులంటే ఒక రకమైన భావన అక్కడ ఉండేది. కానీ నేను కేవలం ఒక పాత్రకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే కథల్లో భాగం కావాలని కోరుకున్నాను” అని ఆమె వివరించారు. విరామం లేకుండా అన్నింటిలో నటించడానికి తాను కేవలం బొమ్మను కాదని.. మనిషిని అని ఆవేదన వ్యక్తం చేసింది. ‘క్వాంటికో’ సిరీస్‌తో మొదలైన ఆమె ప్రయాణం.. బేవాచ్, ది మ్యాట్రిక్స్ 4, , తాజా భారీ సిరీస్ ‘సిటాడెల్’ వరకు సక్సెస్‌ఫుల్‌గా కొనసాగింది. ఇక ఇప్పుడు సుమారు ఎనిమిదేళ్ల విరామం తర్వాత ప్రియాంక మళ్ళీ ఇండియన్ సినిమాలో నటించబోతున్నారు.



## మెగాఫోన్ పట్టిన వరలక్ష్మి శరత్‌కుమార్.. డైరెక్టర్‌గా ‘సరస్వతి’తో సరికొత్త ప్రయోగం!

కోలీవుడ్ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తన కెరీర్‌లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ దర్శకురాలిగా మెగాఫోన్ పట్టింది. ఇప్పటివరకు వెండితెరపై పవర్‌ఫుల్ పాత్రలతో మెప్పించిన ఆమె తన స్వీయ దర్శకత్వంలో ‘సరస్వతి’ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా విడుదలైన ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ వీడియోలో వరలక్ష్మి ద్విపాత్రాభినయం చేస్తూ, ఒకవైపు కఠినమైన దర్శకురాలిగా, మరోవైపు నటిగా కనిపిస్తూ షూటింగ్ సెట్స్‌లో ఎదురయ్యే సరదా సంఘటనలను వినోదాత్మకంగా చూపించారు. హై-కాన్సెప్ట్ ఇన్టెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని వరలక్ష్మి తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి ‘దోస డైరీస్’ బ్యానర్‌పై స్వయంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ స్వరాలు అందిస్తున్నారు. మొదటి సినిమానే అయినప్పటికీ ఎంతో పకడ్బందీ ప్రణాళికతో కేవలం 30 రోజుల్లోనే షూటింగ్‌ను పూర్తి చేసి వరలక్ష్మి తనలోని స్పీడ్ డైరెక్టర్‌ను పరిచయం చేశారు. టైటిల్ లోగోలో ‘X’ అక్షరాన్ని ఎరుపు రంగులో హైలైట్ చేయడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.



## కథలో చాలా మలుపులు ఉన్నాయి

నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న ఎపిక్ పీరియడ్ యాక్షన్ సాగా ‘స్వయంభు’పై టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. ‘సెంగోల్’ కథతో స్టార్ట్ అయిన ఈ టీజర్‌లో శ్రీరాముడికి పరమేశ్వరుడు అందించిన ‘సెంగోల్’ను స్వాధీనం చేసుకునేందుకు జరిగే భీకర యుద్ధాలు కథకు బలమైన నేపథ్యాన్ని అందించాయి.రాజ్యాలు కూలిపోయినా సెంగోల్ మాత్రం అజేయంగా నిలుస్తుంది. ఇలాంటి కీలక సమయంలో ధర్మాన్ని తిరిగి స్థాపించడానికి ముందుకొచ్చే ఓ యోధుడి కథ చూపించడం అద్భుతంగా ఉంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నిఖిల్ మాట్లాడుతూ.. ‘’కార్తికేయ 2’ పాన్ ఇండియా విజయం తర్వాత దానికంటే అద్భుతమైన ప్రాజెక్ట్‌తో రావాలని ఇన్ని రోజులు ఆగాను. చాలా శ్రద్ధతో భయంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ చేసిన సినిమా ‘స్వయంభు’. ఈ టీజర్ కేవలం ఇంట్రడక్షన్ మాత్రమే. కథలో చాలా మలుపులు ఉన్నాయి. ముందు ముందు వచ్చే కంటెంట్‌లో మరింత రివిల్ చేస్తాము. త్రీడీలో చూసినప్పుడు నేనే షాక్ అయ్యాను. ఈ సినిమా 3ఆ లో రాబోతుంది. మీరందరు కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. 1000ఏళ్ల క్రితం మన చిత్తూరు రాయలసీమ ప్రాంతంలో కృష్ణ అనే వారియర్ ఉన్నాడు. అతడి కథ ఇది. అల్లరిగా తిరిగే ఓ అండర్ డాగ్.. రాజ్యాలను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడు అనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది’ అని చెప్పుకొచ్చాడు.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

## కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన...

**సుమారు 1075 మంది పోలీస్, భద్రత సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు**

**వీర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదు.**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ధర్మఘంట,ఫిబ్రవరి12,రామగుండం:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ గురువారం సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపల, వెలుపల బయట ప్రాంగణం ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో అనధికార వాహనాలకు వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదు అని సూచించారు.ప్రజలు మరియు రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు.మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లులోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా మరియు డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.అధికారులు,పోలీసులు ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## మరో పదిహేను రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని ప్రారంభించాలని నేడు జరిగిన ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశం నిర్ణయించింది.

**ధర్మఘంట. ఫిబ్రవరి 12. హైదరాబాద్.**



రాష్ట్ర సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ ఆనంద్, మహేశ్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోగ్తు లతోపాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఉద్యోగుల నూతన హెల్త్ స్కీమ్ కు ఉద్యోగుల తరపున తమ బేసిక్ సాలరీలో 1.5 శాతం మొత్తాన్ని, ప్రభుత్వం తరపున కూడా 1.5 శాతం కేటాయించాలన్న ప్రతిపాదనను ఈ సమావేశంలో అంగీకరించారు. ఈ హెల్త్ స్కీమ్ కు సంబంధించిన మార్గదర్శకాలను మరికొద్ది రోజుల్లో ఖరారు చేసి, ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంతి, ఉప ముఖ్యమంత్రి లచే ప్రకటింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ఉద్యోగ సంఘాల నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా, 12.84 లక్షల మంది డిపెండెంట్లు ఉన్నారని తెలిపారు. ఈ ఉద్యోగులు, పెన్షనర్లలో నాలుగవ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్, గెజిటెడ్, పెన్షనర్లు తమ బేసిక్-పే లో 1.5 శాతం మొత్తాన్ని చెల్లిస్తే సంవత్సరానికి రూ. 528 కోట్లు జమ అవుతాయని, అంతే మొత్తాన్ని ప్రభుత్వం తన వాటాగా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులనుండి ఒకరిని ఈ ట్రస్టు సి.ఈ.ఓ గా నియమిస్తారు.ఉద్యోగులకు ఉత్తమమైన వైద్య సదుపాయాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన హెల్త్ స్కీమ్ ఒక ముందడుగు అని సి.ఎస్ అన్నారు. రానున్న కాలంలో ఈ పథకంలో మార్పులు, చేర్పులపై ట్రస్ట్ సమావేశంలో నిర్ణయిస్తారని తెలిపారు. మరికొన్ని రోజుల్లోనే దీనికి సంబంధించిన మార్గ దర్శకాలను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో టి.ఎన్.జీ.ఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీ.జీ.ఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దేవేందర్, పీఆర్ టీయూ కు చెందిన దామోదర్ రెడ్డి, తెలంగాణా యూ.టి.ఎఫ్ కు చెందిన చావా రవి, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రిటైర్డ్ అధికారుల సంఘం జేఏసీ అధ్యక్షులు లక్ష్మయ్య, మహిళా అధ్యక్షురాలు ఉమా దేవి, తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి చెందిన నాగాంబ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మోహన్ నారాయణ, కార్యదర్శి నర్స రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత పై వినియోగదారులకు అవగాహన ....

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**



తల్లాడ మండలంలోని తెలగారం గ్రామంలో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమం తల్లాడ ఏడిఈ ఎన్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రత పై వినియోగదారులకు అవగాహన కల్పించారు మరియు గ్రామంలోని విద్యుత్ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏఈ రాయల ప్రసాద్, తెలగారం గ్రామ సర్పంచ్ కాళోజీ గారు, గ్రామ ప్రజలు మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల కు మోడల్ పేపర్లు పంపిణీ

**ధర్మ ఘంట ఫిబ్రవరి 12,పెన్ పహాడ్:**



మండల కేంద్రంలోని అనంతారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే సంవత్సరం ఐదో తరగతిలో అర్హత కోరకు కు కార్డ్స్ బాలబాట స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మోడల్ ఎగ్జామ్ పేపర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్డ్స్ బాలబాట జిల్లా కో. ఆర్డినేటర్ మామిడిపరంధాములు మాట్లాడుతూ విద్యార్థులు యొక్క మోడల్ పేపర్ ని చదువుకొని ఎక్కువ గురుకుల సీట్లు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి రమేష్, కార్డ్స్ బాలపాట జిల్లా కోఆర్డినేటర్ మామిడి పరంధాములు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు : పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.

**ధర్మఘంట, ఫిబ్రవరి 12, కరీంనగర్:**



మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 163 (బి.ఎన్.ఎస్.ఎస్) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, (పాత 144 సెక్షన్ )అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ×ూ.ూ. ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 13వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి ఫిబ్రవరి 14వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి, హుజూరాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఆంక్షలు వర్తిస్తాయని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనదన్నారు. ఎలాంటి చట్టబద్ధమైన సభలు లేదా సమావేశాలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి ఉంటుందని పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల శాంతికి భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.ఈ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా గుమిగూడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.అంతేకాకుండ పైన తెలిపిన మున్సిపాలిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓట్ల లెక్కింపు అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకి అనుమతిలేదని సీపీ గౌష్ ఆలం తెలిపారు. ఫైర్ క్రాకర్స్ / టపాకాయలు / బాణాసంచా పేల్చటం పూర్తిగా నిషేధం అని సీపీ తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు.ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్: కేంద్రాల వద్ద మూడంచెల భద్రత.



అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు : సిపి గౌష్ ఆలం

**ధర్మఘంట, ఫిబ్రవరి 12, కరీంనగర్:**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడు స్థాయిల్లో భద్రతను ఏర్పాటు చేశాం. కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిద్ధం చేశామని సీపీ తెలిపారు.మొదటి గేట్ నుండి కేవలం పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు విధుల్లో ఉన్న సిబ్బందికి మాత్రమే అనుమతి.రెండవ గేట్ నుండి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ప్రవేశం కల్పించడమైనది. వీరందరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి. ఓట్ల లెక్కింపు కేంద్రాల వైపు వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టాం. జగిత్యాల-కరీంనగర్ మార్గంలో ప్రయాణించే వారు పోలీసుల సూచనలు పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాల కోసం నిర్ణీత దూరంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించడమైనది. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కౌంటింగ్ కేంద్రం బయట ఎటువంటి గుంపులు ఏర్పడకుండా పుషింగ్ పార్టీలను రంగంలోకి దించామని, నగరవ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నామని సీపీ తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు లేదా నిరసనల పేరిట శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదని, అవి పూర్తిగా నిషేధమని పోలీసు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీపీ స్పష్టంగా తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి....



రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ప్రపంచస్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా బాపూ ఘాట్

**ఢిల్లీ: ఈసా..** మూసీ నదుల సంగమ స్థలిలో ప్రపంచస్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నగాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కేంద్ర మంత్రితో సౌత్ బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి గురువారం భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఇందులో భాగంగా ఈసా.. మూసీ నదుల సంగమ స్థలిలో 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు సీఎం తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిరాభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని అద్దం పట్టేలా గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టును ప్రపంచస్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యావరణ కేంద్రంగా నిలుపుతామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో శాంతి చిహ్నం, జాతీయ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు ఫిబ్రవరి నెలాఖరులో చేసే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

## ఉగాది పురస్కారాలకు 2026 దరఖాస్తుల ఆహ్వానం...

**ధర్మఘంట,ఫిబ్రవరి12,రామగుండం:**



ఉగాదిపర్వదినం పురస్కరించుకొని, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ,(వి.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అందించే ఉగాది పురస్కారాల కోసం ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకులు, కవులు, కళాకారులు, పురహితులు, విద్య, వైద్య రంగం, సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, జానపదం, మిమిక్రి, ఇంద్రజాలం, హరికథ, బుర్రకధ, కోలాటం మొదలైన అంశాలతో పాటూ తదితర సేవా రంగాలకు కూడా వారికి ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందిఅని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఆసక్తి గలవారు పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8977748838 నంబర్ ను సంప్రదించాలని. డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.

## కెసిఆర్ పాలననే ప్రజలు కోరుతున్నారు...

రామగుండం మేయర్ పీఠం బి.ఆర్.ఎస్ దే.

కాంగ్రెస్ గుండాగిరి రౌడీ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారు

కెసిఆర్ సంక్షేమ పాలనే పార్టీ కి శ్రీ రామరక్ష.

రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



కోరుకుంటి చందర్.

**ధర్మఘంట,ఫిబ్రవరి12,రామగుండం:**

రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కి మద్దతుగా నిలిచారని మెజార్టీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ సాధించి మూడవ సారి రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేస్తమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామగుండం లో గుండా పాలన పోలీస్ పాలన సాగుతుందని ప్రజాస్వామ్య విలువలను కపాడేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేశారన్నారు. రామగుండం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కాంగ్రెస్ దుర్మార్గపు అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. బెదిరింపులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా నామినేషన్లు విత్ డ్రా చేయించిన రామగుండం కార్పొరేషన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు మెక్కవోని ధైర్యం తో ఎన్నికల్లో కోట్లాడారన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలిచారన్నారు. తొలి సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. సంక్షేమ సారధి కెసిఆర్ పాలన ప్రజలందరూ కోరుతున్నారన్నారు రాబోవు కాలంలో తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి ఆవడం ఖాయమని చెప్పారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు మూల విజయ రెడ్డి మిర్యాల రాజి రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ నడిపల్లి అభిషేక్ రావు తోపాటు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా నగరంలో ట్రాఫిక్ మళ్లింపు : టౌన్ ఏసీపీ వెంకటస్వామి.

**ధర్మఘంట, ఫిబ్రవరి 12,కరీంనగర్:**




మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు, సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు: జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు: నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు తెలంగాణ చౌక్, రామ్ నగర్, పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్, అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. ఎమర్జెన్సీ వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలు పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు..

## స్వేచ్ఛ ఎన్ జీఓ ఆధ్వర్యంలో భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

కొణిజర్ల మండలంలోని రాజ్యా తండా గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు గుగులోత్ వీరన్న అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందినాడు . సందర్భంగా ప్రముఖ న్యాయవాది బండారు నరేష్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి స్వేచ్ఛ యన్ జి ఓ (ఎన్ జీఓ) సహకారంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వీరన్న భార్య లావణ్యకు స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ చల్లా కోటయ్య ఆర్థిక సాయం అందిస్తూ చెక్ అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాల సత్యనారాయణ, డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ టి సురేందర్, స్థానికులు కవిడ మురళి కృష్ణ, బానోత్



# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలి..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షిక వ్యతిరేక విధానానికి నిరసనగా జాతీయ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తల్లాడ పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన స్థానిక పత్తి మార్కెట్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగింది అనంతరం బస్ స్టాండ్ ఆవరణంలో జరిగిన నిరసన సభ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా ముఖ్య అతిథులుగాపాల్గొని ప్రసంగిస్తూ. కార్మికులు పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసిన. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోర్టులుగా 6సంవత్సరాల క్రితం మార్చిందన్నారు .దేశవ్యాప్త కార్మిక వర్గ ప్రతిఘటన ఫలితంగా నేటి వరకు అమలు చేయలేదన్నారు. 2025 నవంబర్ 21న లేబర్ కోడులను అమలుకు నోటిఫికేషన్ ఇచ్చి అమలుకు







పూనుకుందన్నారు. అలాగే గత శీలకాల పార్లమెంటు సమావేశాలు ముగిసే సమయాన నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి - రామ్ జి స్కీమ్ గా మార్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందన్నారు. దేశంలో గల 40 కోట్ల సంగటిత అసంఘటిత రంగ కార్మికులను. శ్రమజీవులపై చావు దెబ్బ కొట్టింది అన్నారు . దేశ విదేశీ యజమానులకు(కార్పొరేట్లకు) అనుకూలంగా కార్మిక చట్టాలు మార్చింది అన్నారు కార్మికుల శ్రమజీవుల హక్కులను ఒక్కొక్కటి తొలగిస్తున్నారని అందులో భాగమే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా మార్చారు ఇది కార్మికులకు నష్టకరమైనది కేంద్రంలోని నరేంద్ర మోడీ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయి అన్నారు కానీ కార్మికుల నిజ వేతనాలు పెరగలేదన్నారు కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రత కరువైందన్నారు. నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను కార్మిక వ్యతిరేక విధానాలను. పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాతభాస్కరరావు నల్లమోతు మోహన్ రావు షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ చిర్రా లింగయ్య తాళ్ల రాణి టి యు సి ఐ నాయకులు డి రమణ రాఘవ సిహెచ్ నరేష్ టి శ్రీను రాఘవ వెంకటేశ్వర్లు రమేష్ హమాలి సంఘం నాయకులు జి కృష్ణ డి కృష్ణయ్య రైతులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా ప్రమాద బాధితులకు త్వరలో ఎక్స్-గ్రేషియా విడుదల;

**బాధితులకు తిమ్మిరిస్‌లో ఉద్యోగం కల్పిస్తామని మైనారిటీ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు.**

**ధర్మఘంట. ఫిబ్రవరి 12. హైదరాబాద్:**

సౌదీ అరేబియా ప్రమాదంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం బలమైన నిబద్ధతను తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పునరుద్ఘాటించారు, గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఎక్స్-గ్రేషియా సహాయం ఇప్పటికే మంజూరు చేయబడిందని మరియు త్వరలో విడుదల చేయబడుతుందని పేర్కొన్నారు.ఉస్మాన్ మహ్మద్ ఉస్మాన్ మంత్రిని కలిసి బాధితుల కుటుంబాల ఆందోళనలను ఎత్తిచూపి ఒక వినతిపత్రం సమర్పించిన తర్వాత ఈ హామీ లభించింది. వెంటనే స్పందించిన మంత్రి, బాధిత కుటుంబాలకు వీలైనంత త్వరగా ఉపశమనం మరియు మద్దతు చేరేలా ప్రభుత్వం ప్రారంభం నుండే వేగంగా మరియు కరుణతో కూడిన చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కుటుంబాలకు ఆర్థిక సహాయం హామీ ఇచ్చారని, ఇది విషాదం పట్ల ప్రభుత్వ సున్నితత్వాన్ని ప్రదర్శిస్తుందని మంత్రి అజారుద్దీన్ అన్నారు. చెక్కుల పంపిణీలో జాప్యం ముఖ్యమంత్రి బిజీగా ఉన్న అధికారిక షెడ్యూల్ కారణంగానే జరిగిందని, మున్సిపల్ ఎన్నికలు మరియు ఇతర పరిపాలనా




బాధ్యతల వల్లే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అయితే, అన్ని ఆమోదాలు పూర్తయ్యాయి మరియు ఎక్స్-గ్రేషియా మొత్తం పూర్తిగా మంజూరు చేయబడింది.తెలంగాణ ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్-గ్రేషియాను ఆమోదించింది. అదనంగా, కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 2 లక్షల సహాయాన్ని కూడా ప్రకటించింది. మైనారిటీ సంక్షేమ శాఖ చురుకుగా సమన్వయం చేసి, నిధులను సజావుగా మరియు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన అన్ని వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తోంది. ప్రాణనష్టం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వం వెంటనే పరిస్థితికి స్పందించి, సాధ్యమైన అన్ని సహాయాలను అందించిందని అన్నారు. పునరావాస ప్రయత్నాలలో భాగంగా, ప్రాణాలతో బయటపడిన వారిలో ఒకరైన మహ్మద్ షోయబ్‌కు తిమ్మిరిస్‌లో ఉద్యోగం కల్పించబడింది మరియు ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్నాడు. షోయబ్ ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని, బాధితుల శ్రేయస్సు పట్ల ప్రభుత్వం చూపుతున్న నిరంతర ఆందోళనను ఇది ప్రతిబింబిస్తుందని మంత్రి తెలియజేశారు."మైనారిటీ సంక్షేమ మంత్రిగా, బాధిత కుటుంబాలకు సాధ్యమైన ప్రతి సహాయం అందించబడుతుందని నేను వ్యక్తిగతంగా నిర్ధారిస్తున్నాను. మా శాఖ అంకితభావం మరియు అత్యవసరతతో పనిచేసింది మరియు అన్ని మద్దతు బాధితుల కుటుంబాలకు చేరే వరకు మేము వారికి అండగా నిలుస్తాము" అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తిరిగి వచ్చిన తర్వాత, మరింత ఆలస్యం చేయకుండా చెక్కులను అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు, బాధితుల కుటుంబాలకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన సహాయక చర్యలకు ప్రభుత్వం నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# 'కమ్యూనిటీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకం: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్




**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం**

**అభివృద్ధికి అండగాడ భద్రతకు భరోసాగా..**

**ధర్మఘంట. హైదరాబాద్. ఫిబ్రవరి 11.**

సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబరాబాద్ మెట్రోపాలిటన్ చట్టం ప్రకారం 2003లో స్థాపించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతానికి సేవలందిస్తున్న ప్రముఖ అర్బన్ పోలీసింగ్ వ్యవస్థగా నిలిచిందని గుర్తుచేశారు. నాటి తొలి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఎం. మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారని, ఈ 23 ఏళ్ల ప్రస్థానంలో ప్రాంత అభివృద్ధిలో పోలీసుల కష్టం, స్వేదం, త్యాగం కీలక పాత్ర పోషించాయన్నారు. సైబరాబాద్ లో నిర్మించిన ప్రతీ కట్టడంలో, జరిగిన ప్రతి అభివృద్ధి పనుల్లో సైబరాబాద్ పోలీసుల సేవలు చిరస్థాయిగా, అజరామరంగా నిలిచిపోయాని, జాతీయ పతాకం సాక్షిగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.సాంకేతికతను వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌లో సైబరాబాద్ కమిషనరేట్ దేశ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని సీపీ తెలిపారు. పునర్విభజనల నేపథ్యంలో, జనాభా, విస్తీర్ణం ఆధారంగా 'కోర్ అర్బన్ రీజన్ (జఖ=జు)'ని మూడు జోన్లుగా విభజించడం జరిగిందని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌తో సమన్వయం పెంచుతూ పోలీస్ స్టేషన్లు, డివిజన్లను మున్సిపల్ వార్డులు, సర్కిళ్లకు అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు.సైబరాబాద్ పోలీసులు టెక్నాలజీ ఆధారిత కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయన్నారు. సైబరాబాద్ పోలీసుల ప్రొఫెషనల్ నైపుణ్యాలకు జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయన్నారు. సైబరాబాద్ ప్రాంతం దేశ జీడీపీకి గణనీయంగా తోడ్పడుతున్నదని, ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా, బయోటెక్నాలజీ, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగాల వృద్ధికి పోలీసులు కల్పించే భద్రతే పునాది అని సీపీ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు భద్రతా వ్యవస్థ బలోపేతం అయ్యిందని, 23 ఏళ్ల ప్రగతి ప్రతిబింబించే ప్రత్యేక వీడియోను ఆవిష్కరించినున్నట్లు తెలిపారు. అలాగే, సైబరాబాద్ ఇప్పటివరకు కమిషనరేట్‌లో సేవలందించిన మాజీ పోలీస్ కమిషనర్లను సన్మానించనున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలు, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని సీపీ తెలిపారు. యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, వ్యాపారం, పనుల కోసం వచ్చిన లక్షలాది మంది వలస కార్మికుల భద్రత, సంక్షేమం పోలీసుల బాధ్యత అని చెప్పారు. వారికి ఇన్సూరెన్స్, మెడికల్ కేర్ వంటి సదుపాయాలు నిబంధనల ప్రకారం అందించాల్సిందేనని, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సేవ, ప్రవర్తన ద్వారా ప్రజల విశ్వాసం గెలవాలని, 'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు పోలీసులు తోడుగా ఉన్నారన్న భరోసా కల్పించాలని అన్నారు. సైబరాబాద్ లో ప్రత్యేక నేర విభాగాలు, సైబర్ ఎన్ ఫోర్స్ మెంట్ యూనిట్లు, ప్రజలతో భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా భద్రతను మరింతగా బలోపేతం చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో భాగంగా సీపీ ఆఫీసు ప్రాంగణంలో సీపీ మొక్క నాటారు. అనంతరం ధీర, వీర, ధృవ, భీమ, రాఖీ, తేజ, మౌని, లైకా పోలీసు జాగిలాల గౌరవ వందనం సమర్పించాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఫార్మేషన్ డే సందర్భంగా నార్సింగి సైకిల్ ట్రాక్ పై ప్రజలతో కలిసి పోలీసులు ప్రజలతో కలిసి సైక్లింగ్ చేశారు.

**సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో..**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు.

పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్ మరియు రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి అభినందించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇలా కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం మరియు కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

**ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**



మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన వైరా బస్టాండ్ నుండి వైరా మండలం స్నానాల లక్ష్మీపురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ(ఆదివారం )తెల్లవారుజామున ఉదయం 3:00 గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా స్నానాల లక్ష్మీపురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదావకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.భక్తులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## ధర్నా చౌక్ ర్యాలీలో కార్మిక కోడ్‌ల రద్దును కాంగ్రెస్ డిమాండ్




**భారత్ బంద్ సమావేశంలో కోరుతున్న నిర్దిష్ట సవరణలను వివరించిన హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు**

**ధర్మఘంట. హైదరాబాద్, ఫిబ్రవరి 12:**

భారత్ బంద్ సందర్భంగా ధర్నా చౌక్‌లో నిర్వహించిన బహిరంగ సభలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా గురువారం నాలుగు కేంద్ర కార్మిక కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలని లేదా గణనీయంగా సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగుల తొలగింపుపై రక్షణ కోసం 100 మంది కార్మికుల పరిమితిని తిరిగి అమలు చేయాలని, సమ్మె హక్కుపై విధించిన ఆంక్షలను ఉపసంహరించాలని కోరారు.పది కేంద్ర కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాల సంయుక్త వేదిక పిలుపు మేరకు గురువారం భారత్ బంద్ పాటించారు. ర్యాలీ బాఘ్‌లింగంపల్లి లోని ఆర్టీసీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న వీఎస్‌టీ యూనియన్ కార్యాలయం నుంచి ప్రారంభమై, ముషీరాబాద్ గుండా సాగి ఇందిరా పార్క్ వద్ద ముగిసింది. అక్కడ బహిరంగ సమావేశం నిర్వహించారు.ఈ ర్యాలీ మరియు సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ మోతా రోహిత్ ముదిరాజ్ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొని ప్రసంగించారు.తన ప్రసంగంలో ఖాలిద్ సైఫుల్లా, వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రత కోడ్ (2020) మరియు వృత్తి భద్రత కోడ్ (2020) అనే నాలుగు కార్మిక కోడ్‌లు కార్మిక సంఘాలతో తగిన సంప్రదింపులు లేకుండా ఉన్న 29 కార్మిక చట్టాలను భర్తీ చేశాయని చెప్పారు. ఈ మార్పులు కార్మికులు, యజమానులు మరియు రాష్ట్రం మధ్య ఉన్న సంబంధాలను మళ్లీ రూపకల్పన చేశాయని అన్నారు.ఇంతకు ముందు 100 మంది లేదా అంతకంటే ఎక్కువ కార్మికులు ఉన్న సంస్థలు ఉద్యోగుల తొలగింపుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిమితిని 300కి పెంచడంతో మధ్యస్థ స్థాయి సంస్థల్లో పనిచేసే లక్షలాది కార్మికులు రక్షణ లేకుండా పోయారని అన్నారు. అలాగే స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించే పరిమితిని కూడా 100 నుంచి 300కి పెంచడం వల్ల చిన్న, మధ్యస్థ సంస్థల్లో కార్యాలయ పాలన బలహీనపడిందని పేర్కొన్నారు.సమ్మె హక్కు విషయానికి వస్తే, గతంలో ప్రజాప్రయోజన సేవల్లో మాత్రమే సమ్మె నోటీసు తప్పనిసరి ఉండేదని తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం అన్ని రంగాల్లో 60 రోజుల ముందస్తు నోటీసు అవసరమైందని, సర్దుబాటు ప్రక్రియ జరుగుతున్న సమయంలో సమ్మెలు నిషేధించబడుతున్నాయని చెప్పారు. ఇది సంఘటిత కార్మికుల చర్చా శక్తిని తీవ్రంగా తగ్గిస్తుందని వ్యాఖ్యానించారు.అన్ని రంగాల్లో ఫిక్స్‌డ్-టర్మ్ ఉపాధిని సాధారణం చేయడాన్ని కూడా ఖాలిద్ సైఫుల్లా విమర్శించారు. దీని వల్ల శాశ్వత ఉద్యోగాల స్థానంలో తాత్కాలిక ఒప్పందాలు పెరిగి, ఉద్యోగ భద్రత మరింత తగ్గుతోందని అన్నారు.బంద్‌లో కార్మికులు మరియు రైతులు కలిసి పాల్గొనడాన్ని ప్రస్తావిస్తూ, ఇది రక్షణలు మరియు సంస్థాగత మద్దతు తగ్గిపోతున్నాయన్న విస్తృత ఆందోళనలకు ప్రతిబింబమని చెప్పారు. భారతదేశంలో ఇప్పటికే దాదాపు 90 శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలోనే ఉందని, ఫార్మల్ రంగంలో ఉన్న రక్షణలను బలహీనపరిస్తే ఉపాధి మరింత అసంఘటితమవుతుందని హెచ్చరించారు.

కార్మిక సడలింపులు పెరిగితే ఉద్యోగాలు పెరుగుతాయన్న వాదనకు వాస్తవ ఫలితాలు మద్దతు ఇవ్వలేదని ఆయన అన్నారు. ఫార్మల్ ఉద్యోగాల వృద్ధి వేగం పెరగలేదని, తక్కువ ఆదాయ వర్గాల నిజమైన వేతనాలు స్థిరంగా ఉన్నాయని తెలిపారు.ఏ కార్మిక సంస్కరణలైనా అమలు చేసే ముందు త్రిపక్ష సంప్రదింపులు జరపాలని, అసంఘటిత మరియు గిగ్ కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని, రైతులకు కనీస మద్దతు ధర మరియు భరోసా ఉన్న మార్కెట్ ప్రాప్యతకు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని ఖాలిద్ సైఫుల్లా మరోసారి డిమాండ్ చేశారు. కార్మికులు, రైతుల హక్కుల పరిరక్షణ కోసం శాంతియుత ఉద్యమాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. (ముగింపు)

## సింగరేణి లో సార్వత్రిక సమ్మె సక్సెస్...

**ధర్మఘంట,ఫిబ్రవరి12,రామగుండం: ప్రధాన డిమాండ్లు:**

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,తెలంగాణ లోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని,బొగ్గు ఉత్పత్తిని పర్మినెంట్ కార్మికులతో చేయించాలని,సొంత ఇంటి పథకం అమలు చేయాలని,పెర్క్ పై ఇన్ కం ట్యాక్స్ యాజమాన్యమే చెల్లించాలని,ప్రతి నెలా మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి, కారుణ్య నియామకాలు చేపట్టాలని, మారుపేర్ల విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటులకు ఉద్యోగాలు ఇవ్వాలని,డిస్మిస్ ఐన కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని,నేటి సమ్మె సందర్భంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ ఇంక్లైన్ లో గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై మండి పడ్డారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న అజీం పాషా, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మఘంట

# యూరియా ఆన్లైన్ యాప్ అన్నదాతల వ్యథలు తీర్చిందా...?

భారతదేశంలో (ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో) అత్యధికంగా వాడే నత్రజని ఎరువు (యూరియా) చాలా ముఖ్యమైనది. దీనిని "ఎరువుల రాజు" అని కూడా పిలుస్తారు. యూరియాలో నత్రజని శాతం 46% ఉంటుంది. ఇది ఇతర నత్రజని ఎరువుల కంటే చాలా ఎక్కువ. ఇది చౌకగా, సులభంగా రవాణా చేయడానికి, నిల్వచేయడానికి అనువుగా ఉంటుంది. పంటల పెరుగుదలలో నత్రజని పాత్ర గణనీయంగా ఉంటూ, మొక్కలకు ప్రధాన పోషకం మారుతుంది. యూరియా ఇచ్చే నత్రజని వల్ల ఆకులు ఆకుపచ్చగా, బలంగా అవుతాయి(క్లోరోఫిల్ ఏర్పడటానికి సహాయపడుతుంది). కిరణజన్య సంయోగ క్రియ (ఫోటోసింతేసిస్) పెరిగి, మొక్క ఎక్కువ ఆహారం తయారు చేసుకుంటుంది. కాండం, ఆకులు, టిల్లర్లు (తిరిగి పెరిగే శాఖలు) బలంగా పెరుగుతాయి. పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుంది.

**తెలంగాణ-ఆంధ్రలో ప్రాముఖ్యత**

భారతదేశంలో మరియు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి(ప్యాడీ), గోధుమ(వీట్), మొక్కజొన్న, మిర్చి, పప్పు ధాన్యాలు, చెరకు వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరం. హరిత విప్లవం (1960ల నుంచి) తర్వాత యూరియా వాడకం వల్ల వరి, గోధుమ దిగుబడి 10 బస్తాల నుంచి 30 పైగా బస్తాలు వరకు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో వరి- మొక్కజొన్న పంటలకు యూరియా లేకుండా దిగుబడి తగ్గిపోతుంది. అందుకే రైతులు దీని కోసం ఎంతో ఆందోళన చెందుతున్నారు. యూరియా సరైన వాడకం వలన అనేక లాభాలు(ప్రయోజనాలు) ఉన్నాయి. దిగుబడి పెరుగుదల 20-50% వరకు వస్తుంది. దీని చౌక ధర కూడా బస్తా (45-50 కేజీలు)రూ. 266-300 మాత్రమే (ఇతర కాంప్లెక్స్ ఎరువుల కంటే చాలా తక్కువ). అంతేకాదు చల్లడం, కలపడం, వాడకం కూడా సులభంగా ఉంటుంది, జాగ్రత్తలు కూడా అవసరం ఉంది. అతిగా వాడితే నేల ఆమ్లత్వం (సాయిల్ అసిడిఫికేషన్) పెరిగి, నత్రజని నష్టం ఎక్కువై మొక్కకు హాని కలుగుతుంది. ఇతర పోషకాలు (పి, కె, జడ్‌ఎన్, ఎస్) లోపం వస్తుంది.

**తెరపైకి నానో యూరియా**

ప్రస్తుతం నానో యూరియా వంటివి ప్రోత్సహిస్తున్నారు. తక్కువ మోతాదులో ఎక్కువ ప్రయోజనం, పర్యావరణానికి మంచిది. యూరియా లేకుండా భారత రైతాంగం (ముఖ్యంగా వరి- గోధుమ ఆధారిత వ్యవసాయం) ఊహించడం కష్టం. ఇది దిగుబడి పెంచడానికి, ఆహార భద్రతకు కీలకం. కానీ, సరైన మోతాదు, సమయం, ఇతర ఎరువులతో కలిపి వాడితేనే ఎక్కువ లాభం పొందవచ్చు, నేల ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చు.

**తెలంగాణలో యూరియా ఆన్‌లైన్ బుకింగ్ విధానం**

తెలంగాణాలో ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా యూరియా యాప్" పై రైతులు తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ యాప్‌ను అక్రమాలు, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి, పారదర్శకంగా సరిపడా యూరియా అందించడానికి తీసుకొచ్చింది. కానీ, అమలులో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో రైతులు ఆందోళనలు, ధర్నాలు చేపడుతున్నారు. యాప్‌లో సాంకేతిక లోపాలు తలెత్తి బుక్ చేసిన తర్వాత డీలర్ దగ్గర స్టాక్ లేకపోవడం, యాప్‌లో స్టాక్ కనిపించినా వాస్తవంలో లేకపోవడం, ఓటీపీ, బుకింగ్ ఐడి సమస్యలతో పాటు, బుక్ చేసిన 24-48 గంటల్లో తీసుకోకపోతే బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. దీనితో రైతులు రాత్రి, అర్ధరాత్రి వరకు వెళ్లాల్సి రావడం ఇబ్బందిగా మారింది. అంతేకాదు ఒకసారి తీసుకున్న తర్వాత 15 రోజుల వరకు మళ్లీ బుక్ చేయలేకపోవడం పంటలకు అవసరమైన సమయంలో ఇబ్బంది అవుతుంది. ఇక స్మార్ట్‌ఫోన్ లేని రైతుల పరిస్థితి పరేషాన్ కలిగిస్తుంది. చాలా మంది రైతులకు స్మార్ట్‌ఫోన్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఏవోల ద్వారా సహాయం తీసుకోవాల్సివస్తుంది. కౌలు రైతులకు భూమి యజమాని ఓటీపీ ఇవ్వాల్సి రావడంతో గ్యాప్ ఏర్పడుతుంది. స్థానిక పరిమితి లేకపోవడంతో ఇతర మండలాల వారు బుక్ చేయడం వల్ల స్థానిక రైతులకు దొరకకపోవడం తలనొప్పిగా మారింది.



మొత్తంగా యూరియా కోసం ఏర్పాటు చేసిన యాప్ వల్ల క్యూ లైన్లు తగ్గినా, సరఫరాలో సమస్యలు కొనసాగుతున్నాయి.

**రైతుల ఆందోళనలు ప్రధాన డిమాండ్లు**

రాష్ట్రంలో కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, ములుగు, వరంగల్ వంటి జిల్లాల్లో రైతులు రోడ్లపైకి ఎక్కడం, ధర్నాలు చేస్తూ యాప్ రద్దు చేయాలని, ఆఫ్‌లైన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల యాప్ వల్లే యూరియా దొరకడం లేదని, ఇది రైతులకు శాపంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ఈ విధానాన్ని ఖరీఫ్/రబీ సీజన్లలో అమలు చేస్తోంది, కానీ, రైతుల అనుభవాల దృష్ట్యా ఇది పూర్తిగా విజయవంతం కాలేదని తెలుస్తుంది. ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.


**గంట సోమన్న, సీనియర్ జర్నలిస్ట్.**

## జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు..

**ఎలాంటి సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు..**

**ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు: ఎస్పీ రోహిత్ రాజు..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12**



శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## మార్చి 1న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక..




**ఖమ్మంలో భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు మార్చి 1న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అటల్ బిహారి వాజ్ పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఖమ్మం వస్తున్నారని, వారితోపాటు ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, అఖిలభారత సామాజిక సమరసత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మం ఎస్సార్ గార్డెన్ లో జరిగే అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో 'అటల్ జీకి అక్షర నీరాజనం కవితా సంకలనం' పుస్తక ఆవిష్కరణ ఉంటుందన్నారు. భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన మహా నాయకుడు వాజ్ పేయి అని, వారు చూపిన మార్గాన్ని భావితరాలకు చేరేవిధంగా శతజయంతి వేడుకలను ఖమ్మంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శులు యలమందల మధు, బోళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..

**మద్యం దుకాణాలు బంద్ పోలీస్ కమిషనర్..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**




శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైక్‌లు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టుకోవడం, టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

## ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) ఉత్పత్తి లక్ష్య సాధనకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

**3జీ ఎథనాల్ ప్రోత్సాహంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి...**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**



న్యూ ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం అమలు, లక్ష్య సాధనపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమం (ఈ20) లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? 3వ తరం (3జీ) ఎథనాల్ ఉత్పత్తికి ప్రత్యేక బ్లూప్రింట్ ఉందా? లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత ఉత్పత్తి సామర్థ్య పెంపుపై చేపట్టిన చర్యలేమిటి? అని వివరాలు కోరారు. దీనికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 20 శాతం లక్ష్య సాధన దిశగా చర్యలుదేశంలో ఎథనాల్ మిశ్రమాన్ని దశలవారీగా పెంచుతూ 20 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెరకు మొలాసిస్‌తో పాటు ధాన్యాలు, ఎఫ్‌సీఐ బియ్యం, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ ఫీడ్‌స్టాక్‌లను అనుమతించడం ద్వారా ఉత్పత్తి విస్తరణకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

ఎథనాల్ కొనుగోలుకు కేంద్రం నిర్ణయించిన ధరల విధానాన్ని అమలు చేస్తున్నట్లు, డిస్టిలరీల స్థాపనవిస్తరణకు వడ్డీ సబ్సిడీ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

**జీఎస్టీ తగ్గింపు.. దీర్ఘకాల ఒప్పందాలు**

ఈబీపీ కింద సరఫరా చేసే ఎథనాల్‌పై జీఎస్టీని 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలు కుదుర్చడం ద్వారా సరఫరా స్థిరత్వం కల్పిస్తున్నట్లు వివరించారు. అడ్వాన్స్ బయోఫ్యూయెల్స్, 3జీ ఎథనాల్ ప్రాజెక్టులకు 'ప్రధాన మంత్రి జీ-వాన్' యోజన కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.

**2జీ3జీ ఎథనాల్ పరిశోధనలకు ఊతం.**

లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి పరిశోధనలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రోజుకు 10 టన్నుల బయోమాస్ ప్రాసెసింగ్ సామర్థ్యంతో యూనిట్ ఏర్పాటు చేసి సుమారు 3,000 లీటర్ల ఎథనాల్ ఉత్పత్తి సాధ్యమవుతోందని చెప్పారు. అదేవిధంగా ఐఓసీఎల్ ఆర్&డి విభాగం 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధి చేసి పనిపట్‌లో డెమన్‌స్ట్రేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థలు కూడా లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధిపై చర్యలు చేపట్టినట్లు సమాధానంలో వెల్లడించారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌లో హోరాహోరీ విస్తుపోయేలా ఎగ్జిట్ పోల్ ఫలితాలు




**హాట్‌హాట్‌గా కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు**

**మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు తీవ్ర ఉత్కంఠత**

**భారీగా నగదు, కానుకలు పంచిన కాంగ్రెస్ఎదురుతిరిగినవారిపైదాడులు**

**కాంగ్రెస్‌గూండాలు పోలీసులు అధికార పార్టీకి సహకరించినట్లు ఆరోపణలు**

**చాలా చోట్ల వివాదం రాజుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న పరిస్థితి**

**ప్రజలు బాగా విశ్వసించే పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ విశ్లేషణలు**

చెన్నూరి అన్వేషి
ఎగ్జికూటివ్ ఎడిటర్

తెలంగాణ రాజకీయాలు హాట్‌హాట్‌గా కొనసాగుతున్న సమయంలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు తీవ్ర ఉత్కంఠ నెలకొన్నాయి. కాంగ్రెస్ గూండాలు. పోలీసులు అధికార పార్టీకి సహకరించడంతో చాలా చోట్ల వివాదం రాజుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న పరిస్థితి మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రలోభాలకు గురి చేయగా బహిరంగంగా డబ్బులు, కానుకలు పంచింది. ఎదురు తిరిగిన వారిపై కాంగ్రెస్ గూండాలతోపాటు స్వయంగా అగ్ర నాయకులు రంగంలోకి దిగి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ ఉత్కంఠ మధ్య జరిగిన ఓటింగ్ భారీగా నమోదు కాగా ఈ పోలింగ్‌పై ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చాయి. ప్రధానంగా పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ ఫలితాలు బాగా విప్రజలుశ్వసిస్తారు. ఆ ఫలితాలపై విశ్లేషణ పరిశీలిస్తే తెలంగాణలో మొత్తం 116 మున్సిపాలిటీలతోపాటు 7 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు జరిగాయి. మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్ లలో కూడా అత్యధికంగా కాంగ్రెస్ గెలుస్తుందని పీపుల్స్ పల్స్ సంస్థ తన ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో వెల్లడించింది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి మద్దతు తెలపడం కానీ క్లీన్ స్వీప్ దిశగా కాంగ్రెస్‌కు ఓట్లు పడలేదని స్పష్టమవుతోంది. ఇక బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా విజయవంతం ఐందని కాంగ్రెస్ పోటీగా వార్డులు గెలుచుకుంటుందని తేలింది. అయితే మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం బీఆర్ఎస్ పార్టీకి ఈసారి ప్రాధాన్యం లేదని స్పష్టమవుతోంది. మొత్తం 7 కార్పొరేషన్లలో రాజకీయ పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య జరిగిందని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ ఆధిక్యం సాధిస్తుందని మిగిలిన ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ విజయం సాధించే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేల్లో తేలుతోంది.

**మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్**

అతిపెద్ద మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక్కడ కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగుతుందని అంచనా. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కొన్ని స్థానాలు సాధించే అవకాశం ఉండగా.. కాంగ్రెస్‌కు పీఠం దక్కే అవాకాశాలు ఉన్నాయి.

**నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. మేజిక్ ఫిగర్ 31 మంది కౌన్సిలర్లు కావాలి. ఇందూరు గడ్డపై కాషాయ జెండా ఎగిరే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ గణనీయమైన స్థానాలు పొందే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రభావం ఉండదని.. ఎంఐఎం, కాంగ్రెస్ ప్రభావం చూపాయని ఎగ్జిట్ పోల్ ఫలితాలు అంచనా వేశాయి.

**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా మేజిక్ ఫిగర్ 34. బీజేపీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. బీజేపీకి స్వల్ప ఆధిక్యంతో కార్పొరేషన్ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ, ఎంఐఎం పార్టీలకు కొన్ని స్థానాలు దక్కే అవకాశం ఉంది.

**నల్లగొండ మున్సిపల్‌కార్పొరేషన్**

నల్లగొండ కార్పొరేషన్‌లో 48 డివిజన్లు ఉండగా మేజిక్ ఫిగర్ 25 ఉండాలి. ఇక్కడ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంటుందని అంచనా. బీఆర్ఎస్ పార్టీ రెండో స్థానంలో బీజేపీకి ఒక్క కార్పొరేటర్ కూడా లభించే అవకాశాలు లేవు.

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్**

మంచిర్యాల కార్పొరేషలో 60 డివిజన్లు ఉన్నాయి. ఇక్కడ కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ తర్వాత అధిక స్థానాలు.. బీజేపీకి అతి తక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉంది.

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్**

ఇక్కడ కాంగ్రెస్ అత్యధిక స్థానాలు సొంతం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో వెల్లడైంది. అయితే అనూహ్యం సీపీఐ/ సీపీఎం కూడా అధిక స్థానాలు గెలుపొందే అవకాశాలు ఉండగా.. బీఆర్ఎస్ పార్టీ కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది. బీజేపీ ఇక్కడ బలహీనంగా ఉంటుందని తెలుస్తోంది.

**రామగుండం మున్సిపల్‌కార్పొరేషన్**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా ఇక్కడ కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ తర్వాత.. ఇక మిగతా పార్టీలకు ఒక్కో స్థానం లభించే అవకాశాలు ఉన్నాయి

## రిపోర్టర్ సురేష్ కుటుంబానికి (ఐజేయు) తల్లాడ మండల కమిటీ ఆర్థిక సాయం అందజేత...



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

తల్లాడ మండల మనప్రగతి రిపోర్టర్ అద్దంకి సురేష్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ సంఘం తల్లాడ మండల కమిటీ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. సురేష్ కుటుంబానికి 20వేలు తక్షణ సాయంగా అందించారు. అదేవిధంగా చిన్న పిల్లలు ఉండటంతో వారు చదువుకునేందుకు ఉచితంగా చదువు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐజయు మండల కమిటీ గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్ యూనివర్సల్ విద్యాలయంలో ఇద్దరు చిన్నారులకు 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందించే విధంగా హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి బహుదూర్, దేవబత్తిని సీతారాములు, గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్, దాసరి శ్రీనివాసరావు, మండల కమిటీ బాధ్యులు గొడ్ల బాబురావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, బోనాసి శ్రీనివాసరావు, కాంపాటి రవి, వేము విజయ్, రేగళ్ల శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.

ధర్మఘంట

# నిలిచిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు కొనుగోలుదారుల అరిగోస?









**రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ సంస్థల మాయాజాలం?**
**బజారున పడుతున్న అమాయకపు కొనుగోలుదారులు**
**ఫ్రీ లాంచ్, ఫ్రీ లాంచ్, చవక ధరల పేరుతో బురిడీ!**
**అట్టహాసంగా ప్రారంభం వసూళ్ల తర్వాత నిదానం**
**ఈడీ, ఐటీ సోదాలు సరే! రెరా జోక్యంతోనే పరిష్కారం సాధ్యం**

చెన్నూరి అన్వేషి
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్

మధ్య తరగతి ప్రజలకు సొంతిల్లు ఒక కల! ఆ కల కోసం రేయింబళ్లు కష్టపడతారు. కడుపు కట్టుకొని రూపాయి రూపాయి పోగేస్తారు. పొదుపు చేసుకున్న సొమ్మునంతా తీసుకెళ్లి బిల్డర్ చేతిలో పోస్తారు! ఇక రెండేళ్లలో సొంతింటికి వెళ్లడమేనంటూ కలలు కంటూ ఉంటారు. కలల తీరానికి చేరుకునే మార్గంలా ఈఎంఐలు మొదలవుతాయి కానీ ఏం విచిత్రమో కానీ కలల తీరం మాత్రం చేతికి అందడం లేదు. ఇదే రియల్ ఎస్టేట్ మాయాజాలం! మహామోసం మార్గంలా ఈఎంఐలు మొదలవుతాయి కానీ ఏం విచిత్రమోకానీ కలల తీరం మాత్రం చేతికి అందడం లేదు. ఇదే రియల్ ఎస్టేట్ మాయాజాలం! మహా
మోసం!

**బజారున పడుతున్న అమాయకపు కొనుగోలుదారులు**

ప్రీలాంచ్ ఫ్రీ లాంచ్. ఎర్లీబర్డ్ పేరు ఏదైతేనేం? ముందుగానే కస్టమర్ల నుంచి భారీగా అడ్వాన్సులు కట్టించుకోవడం ఆ తర్వాత సదరు నిర్మాణ భూమి చిక్కుల్లో పడినా లేదా ఒక ప్రాజెక్టు కోసం సమీకరించిన సొమ్మును మరో ప్రాజెక్టుకు మళ్లించినా. వాటిపై ఈడీ, ఐటీ సోదాలు ఆస్తుల సీజ్‌తో ప్రాజెక్టుల పని నెమ్మదించడం! కొన్ని కేసులలో అటకెక్కించడం! మరికొన్ని వెంచర్లు ప్రారంభించిన తర్వాత అనుమతులు లేక ఆగిపోతున్నాయి. హైదరాబాద్‌లో, నగరం చుట్టుపక్కల ఇలా అనేక ప్రాజెక్టులు ఏళ్ల తరబడి కునారిల్లుతున్నాయంటే ఆశ్చర్యం లేదు. నిజానికి ఇక్కడ తప్పు చేసింది బిల్డర్ అయితే శిక్ష మాత్రం ఆ వెంచర్లలో ఫ్లాట్లు బుక్ చేసిన కొనుగోలుదారులకే పడుతున్నది. ఎందుకంటే.. అప్పటికే ఈఎంఐలు ప్రారంభం అయి ఉండటంతో.. ప్రతి నెలా వాటిని కట్టక తప్పదు. మరోవైపు సొంతిల్లు చేతికి అందేదీ లేదు. వీటికి తోడు ఇప్పటికే ఉంటున్న ఇంటికి ప్రతి నెలా అద్దె చెల్లించకా తప్పదు. ఇలా ఒక పనికి డబుల్ భారాలు మధ్యతరగతి కలలను ఛిన్నాభిన్నం చేసి పారేస్తున్నాయి. మరోవైపు అక్రమాల పేరిట నిర్మాణాలు ఆపించి.. ఆస్తులు సీజ్ చేస్తున్న ఈడీ, ఐటీ తదితర సంస్థలు.. వాటిల్లో డబ్బు పెట్టి మోసపోయిన సామాన్యులకు పరిష్కారాలు చూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకూ హైదరాబాద్, చుట్టుపక్కల సగంలో ఆగిపోయిన, నిలిపివేసిన ప్రాజెక్టులపై 493 కేసులు రెరాలో నమోదయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

మొత్తం 25 ప్రాజెక్టులలో 6,619 యూనిట్ల పనులు నిలిచిపోయాయి

రెరాలో రియల్ ఎస్టేట్ సంస్థల మోసాలపై 2,340కి పైగా ఫిర్యాదులు అందాయి.

సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ సంస్థ అమీన్‌పూర్‌లో ప్రీలాంచ్ పేరుతో 2,500 మంది నుంచి రూ.3వేల కోట్ల వరకు మోసపూరితంగా వసూలు చేసిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కూకట్‌పల్లిలోని ఇందు ప్రాజెక్టులో వేయి కుటుంబాలు నష్టపోయాయని చెబుతున్నారు.

ఉదయ్ ఎస్ఎస్‌వీ, శ్రీ కృష్ణ, క్వోరిజోన్, సువర్ణ గ్రూప్, సాయి సూర్య, జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, వాసవి రియాల్టీ వంటి సంస్థలు సోదాలు, ప్రాపర్టీ సీజ్, డాక్యుమెంట్ల సీజ్ వంటివి ఎదుర్కొంటున్నాయి.

సదరు వెంచర్లలో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు అటు ప్రాజెక్టు పూర్తికాక, ఇటు ఈఎంఐ, ఇంటి అద్దెల చెల్లింపు భారాలతో సతమతమవుతున్నారు. కొందరు ధైర్యం చేసి రెరాను ఆశ్రయించి ఉపశమనం పొందుతున్నా చాలామంది ఫిర్యాదు చేసేందుకు సాహసించకపోవడం, ఉన్న డబ్బులకు కూడా తిరకాసు వస్తుందేమోనన్న భయాలు రియల్టర్లకు కలిసి వస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి

**బిల్డర్ అవతారమెత్తాల్సిన దుస్థితిలో కొనుగోలుదారులు**

దుండిగల్ మునిసిపాలిటీ పరిధి భౌరంపేటలో జయ ప్లాటినం.. 60 ఫ్లాట్లతో అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని ప్రారంభించింది. కొందరు ఫ్లాట్స్ బుక్ చేసుకున్నారు. ఏమైందో ఏమో కానీ 2022లో బిల్డర్ పనులు నిలిపివేశారు. బిల్డర్ వద్దకు ఎన్నిసార్లు వెళ్లినా స్పందించకపోవడం, పనులు తిరిగి ప్రారంభించకపోవడంతో విసుగుచెందిన కొనుగోలుదారులు రెరాను ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన రెరా డెవలపర్‌కు జారీ అయిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. నిర్మాణ బాధ్యతలను కొనుగోలుదారులకు అప్పగించింది. కాంట్రాక్టర్ ద్వారా పెండింగ్ పనులు పూర్తి చేయించుకున్న కొనుగోలుదారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తెప్పించుకున్నారు. జయ డైమండ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌దీ అదే కథ. కొన్ని నెలలుగా పనులు జరుగకపోవడం తో కొనుగోలుదారులు రెరాను ఆశ్రయించగా, బిల్డర్‌ను తప్పించి నిర్మాణాలు పూర్తి చేసే బాధ్యతను కొనుగోలుదారులకే అప్పగించారు.

లిసంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో

**అమీన్‌పూర్‌లో ఫ్రీ లాంచ్ మోసంలి**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ సాహితి శర్వణి ఎలైట్ పేరుతో ఫ్రీ లాంచ్ ప్రాజెక్టు ప్రారంభించింది. ఈ సంస్థ యజమాన్యంపై మొత్తం 17 ప్రాజెక్టుల విషయంలో కేసులు నమోదయ్యాయి. అమీన్‌పూర్‌లో 23 ఎకరాల విస్తీర్ణంలో 11 భారీ టవర్లను ఈ సంస్థ ప్రకటించింది. ఒక్కో టవర్‌లో 33 అంతస్తులు నిర్మాణం చేస్తున్నట్లు అందమైన బ్రోచర్లు ముద్రించి, పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. దీంతో వందల మంది ఎగబడి ఫ్రీ బుకింగ్ చేసుకున్నారు. మార్కెట్ ధర కన్నా తక్కువగా అమీన్‌పూర్, మాదాపూర్, కూకట్‌పల్లి, తెల్లాపూర్ ప్రాంతాలలో ఫ్రీ లాంచ్ ఆఫర్లు ప్రకటించారు. సుమారు 2,500 మంది కొనుగోలుదారుల నుంచి రూ.3వేల కోట్ల వరకు వసూలయ్యాయి. ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోవడమే కాకుండా, మోసపూరితంగా వినియోగదారులను నిండా ముంచినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో సంస్థ యజమాని బూదాటి లక్ష్మీనారాయణ, ఇతర డైరెక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈడీ అధికారులు లక్ష్మీనారాయణతో పాటు డైరెక్టర్ పురుషోత్తంరావును అదుపులోకి తీసుకుని విచారించారు. వీరి నుంచి రూ.174 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ జప్తు చేసింది. మొత్తం 64 కేసులలో 19 కేసులలో మాత్రమే చార్జ్‌షీట్ దాఖలు కాగా మిగతా కేసులపై విచారణ
జరుగుతోంది.

**బండ్లగూడ జాగీర్ లో ఉపశమనం లేని శ్రీవారి బృందావనం**

గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ పరిధిలో శ్రీవారి బృందావనం కథ మరోటి. ఇక్కడ 'నివాస' ప్రాజెక్టును 0.98 ఎకరాల విస్తీర్ణంలో డబుల్, ట్రిబుల్ బెడ్ రూమ్ యూనిట్లను నిర్మాణం చేస్తున్నట్లు ప్రకటనలు గుప్పించింది. మే 2024 నాటికి ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించాల్సి ఉంది. బిల్డర్ సకాలంలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కొనుగోలుదారులు రెరాలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన రెరా పనులు, బుకింగ్స్, లావాదేవీలు నిలిపివేయాలని, కొత్తగా విక్రయాలు చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. దీన్ని నిషేధిత జాబితాలో చేర్చింది.

**సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో రూ.4.41 కోట్ల మోసం**

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో అనుమతులు లేకుండా జూబ్లీహిల్స్‌కు చెందిన ఒక రియల్ ఎస్టేట్ సంస్థ ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది. తొమ్మిది మంది కొనుగోలుదారుల నుంచి రూ.4.41 కోట్లు వసూలు చేసింది. అయినా.. పనులు ప్రారంభించకపోవడంతో సదరు సంస్థపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ)లో కేసు నమోదు చేశారు. ఆరు నెలల్లో అనుమతులు తీసుకుని పనులు మొదలు పెడ్తామని చెప్పి తమ నుంచి డబ్బులు వసూలు చేశారని కే మహేశ్, టీ చంద్ర కిరణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. బిల్డర్ హామీ ప్రకారం 2021 డిసెంబర్‌లో రూ.35 లక్షల చొప్పున చెల్లించి ఎంఓయూ చేసుకున్నామని ఫిర్యాదులో తెలిపారు. పనులు ప్రారంభించకపోవడంతో బిల్డర్‌ను నిలదీశారు. ఎట్టకేలకు 2023 జూన్‌లో భూమి పూజ చేసి కొనుగోలుదారులను సంస్థ శాంతిపచేసేందుకు ప్రయత్నించింది. కానీ 2025లో తిరకాసు పెట్టింది. పెరిగిన విస్తీర్ణానికి అదనంగా డబ్బు చెల్లించాలని, దానికి జీఎస్టీ కూడా వర్తిస్తుందని చెప్పడంతో.. తాము మోసపోయినట్టు గుర్తించామని బాధితులు పేర్కొన్నారు. ఇదే విషయంలో నిలదీయడంతో సంస్థ యజమాని సుధాకర్.. 2025 ఆగస్ట్‌లో ప్రాజెక్టును నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు.

**మాట తప్పిన వాసవి డెవలపర్స్**
**హఫీజ్‌పేటలో వాసవి రియల్టర్స్‌లి**

వా సవి లేక్ సిటీ పేరుతో భారీ ప్రాజెక్టును ప్రారంభించింది. 2023లో పూర్తి చేయాల్సి ఉన్నా.. ఇప్పటికి అనేకసార్లు తేదీలు సవరించారు. అయినా కొనుగోలుదారులకు ఫ్లాట్లు అప్పగించలేదు. ఒప్పందం ప్రకారం డెవలపర్ పనులు పూర్తి చేయనందున వినియోగదారులకు 10.8 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలని రెరా ఆదేశించింది. ఒక్కో వినియోగదారుడు రూ.1 కోటి వరకు డెవలపర్‌కు చెల్లించి, బ్యాంకులకు ఈఎంఐలు చెల్లిస్తూ, ఆర్థికంగా నష్టపోతూ, మానసికంగా వేదన అనుభవిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని దుస్థితి నెలకొంది. ఇదే సంస్థ బాచుపల్లిలో వాసవి అర్బన్ పేరుతో భారీ రెసిడెన్షియల్ ప్రాజెక్టును ప్రారంభించింది. 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తొలుత చెప్పి, దాన్ని మరో 12 నెలలు పొడిగించారు. దీంతో కొనుగోలుదారులు సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. రెరాకు ఫిర్యాదు చేయడంతో డెడ్ లైన్ ఆగస్టు 2026కు తగ్గించారు. కొందరు కొనుగోలుదారులకు ప్రతి నెలా రూ.7వేల చొప్పున గుడ్ విల్ సపోర్టు కింద డెవలపర్ చెల్లిస్తున్నారు. ఎల్బీ నగర్‌లో వాసవి గ్రూపు 29.37 ఎకరాల్లో 11 టవర్లలో 33 అంతస్తుల ఎత్తులో భారీ అపార్ట్ మెంట్లను నిర్మాణం చేస్తున్నది. డిసెంబర్ 2026 నాటికి కొనుగోలుదారులకు అందచేయాల్సి ఉంది. పనులు పూర్తి కాకపోవడం, కొనుగోలుదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో 2028 జూన్ నుంచి డిసెంబర్ మధ్య పూర్తి చేసి అప్పగించాలని రెరా గడువు విధించింది. ఇంతకు ముందు వాసవి లేక్ సిటీ ప్రాజెక్టును ఆలస్యం చేయడంతో రెరా పెనాల్టీలు విధించింది.

**మూసాపేటలో కోట్లాది రూపాయల నిధులు మళ్లింపు**

మూసాపేట వై జంక్షన్‌లో అజయ్ సల్కే కుటుంబం ఆధ్వర్యంలోని 'వైట్ వాటర్స్' కొనుగోలుదారుల నుంచి అడ్వాన్స్ రూపం వసూలు చేసిన సొమ్ములో రూ.30 నుంచి రూ.50 కోట్ల వరకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒకే ఫ్లాట్‌ను ఇద్దరు ముగ్గురుకి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. 15 అంతస్తుల వరకే అనుమతులు ఉండగా అదనంగా రెండు అంతస్తులు నిర్మాణం చేసి విక్రయాలు కూడా చేశారని తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టులో 80 శాతం విక్రయాలు పూర్తి చేసిన డెవలపర్, డబ్బులు లేవంటూ కొద్ది నెలలుగా పనులు నిలిపివేశారు. నిజానికి ఈ ప్రాజెక్టులో 'జనప్రియ' సంస్థ పేరును ఉపయోగించారు. వాస్తవం ఏమంటే ఆ భూమి.. జనప్రియ సంస్థది. డెవలపర్ మాత్రం వైట్ వాటర్స్.

**ఆ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు**

కూకట్‌పల్లి, నార్సింగి, కోకాపేట ప్రాంతాలలో ఎక్కువగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు హెచ్ఎండీఏతో పాటు హైడ్రాకు ఫిర్యాదులు అందుతున్నాయి. పనులు అసంపూర్తిగా వదిలేయడం, అనుమతులు లేని నిర్మాణాల కారణంగా వినియోగదారులు అధికంగా నష్టపోతున్నారు. నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్‌లో గండిపేట నాలాను కబ్జా చేసి ఒక రియల్ ఎస్టేట్ సంస్థ భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నది. సర్వే పేరుతో హడావుడి చేసిన హైడ్రా ఆ తరువాత చర్యలు తీసుకోకుండా వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఐటీ, ఈడీ అకౌంట్ ఫ్రీజ్ చేసినా రెరా జోక్యంతోఐటీ, ఈడీ వంటి సంస్థలు సోదాలు నిర్వహించి అకౌంట్లు సీజ్ చేసిన తరువాత వాటిల్లో ఉన్న డబ్బును వినియోగించి నిర్మాణాలు చేసే అవకాశం కూడా ఉండదు. కేసు తేలే వరకు పరిస్థితి ఏమిటి? బిల్డర్‌కు శిక్ష వేయండి కానీ మమ్మల్ని శిక్షించడమేంటని బాధితులు వాపోతున్నారు. ఫ్లాట్ల కొనుగోలుదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే హామీ ఏంటనేదే నేడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. కొనుగోలుదారుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు ఈడీ, ఐటీ సంస్థలు సోదాలు నిర్వహిస్తే ఆయా ప్రాజెక్టుల్లో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వాళ్లు మొదట రెరాకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలి.రెరా చట్టం సెక్షన్ 8 కింద డెవలపర్ విఫలమైనట్టు తేలితే కొత్త డెవలపర్‌ను నియమించే అధికారం రెరాకు ఉంది. చట్టం ప్రకారం ఫ్లాట్ల కొనుగోలుదారుల డబ్బులో 70 శాతం ఎస్క్రో ఖాతాలో ఉండాలి. ఈ డబ్బును సంబంధిత ప్రాజెక్టుకే వాడాలి.ఐటీ, ఈడీ అకౌంట్ ఫ్రీజ్ చేసినా రెరా జోక్యంతో ఈ నిధులతో నిర్మాణం పూర్తి చేసి కొనుగోలుదారులకు ఫ్లాట్లు అప్పగించ వచ్చు.ఫ్లాట్లు కొన్నవారు సంఘంగా ఏర్పడి కోర్టు లేదా రెరా అనుమతితో వారే కాంట్రాక్టర్‌ను నియమించుకొని పూర్తి చేసుకోవచ్చు. ఒక వేళ నిర్మాణం అసాధ్యమైతే కస్టమర్ కోర్టు ద్వారా డబ్బు వడ్డీతో సహా రికవరీ చేసుకోవచ్చు. ఈడీ అటాచ్ కేసులో రిఫండ్ ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుంది అవసరమేత్తై కొనుగోలు దారులు హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేసుకోవచ్చు. వేసుకోవచ్చు. సమస్యలు పరిష్కరించే అవకాశం వున్నా పట్టించుకోని ప్రభుత్వం

**ప్రభుత్వ ఏజెన్సీలు**

ఇలా వివిధ మార్గాలలో వినియోగదారుడికి సంక్షేమం దిశగా పరిష్కారం దొరికే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఏజెన్సీలు ఆదిశగా సమాలోచనలు చేయడం లేదన్న విమర్శలున్నాయి. ఈడీ, ఐటి లాంటి దాడులు జరిగినప్పుడు రెరా స్వచ్ఛందంగా జోక్యం చేసుకొని కొనుగోలుదారులకు న్యాయం చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

## హైదరాబాద్ కేపీహెచ్‌బీలో గురువారం భారీ అగ్నిప్రమాదం



**హీరో బైక్ షోరూంలో ఒక్కసారిగాఎగిసిపడిన మంటలు**
**షోరూంలో ఉన్న పలు కొత్త బైక్‌లు,ఫర్నీచర్ అగ్నికి ఆహుతి**
**అదృష్టవశాత్తూప్రమాదంలో జరగని ప్రాణనష్టం**

చెన్నూరి అన్వేషి
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్

హైదరాబాద్ నగరంలో మరోసారి అగ్నిప్రమాదం కలకలం రేపింది. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయినగర్‌లో ఉన్న హీరో మోటార్స్ షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.గురువారం ఉదయం జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. షోరూం లోపలి నుంచి భారీగా పొగలు రావడాన్ని గమనించిన స్థానిక నివాసితులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.అయితే ప్రమాదానికి గల ప్రాథమిక కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైర్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, అవి షోరూంలోని ఇతర వస్తువులకు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. షోరూంలో కొత్త వాహనాలతో పాటు సర్వీసింగ్‌కు వచ్చిన బైక్‌లు కూడా ఉండటంతో ప్రమాద తీవ్రత పెరిగినట్లు సమాచారం. అయితే, ఈ ప్రమాదం జరిగిన సమయంలో షోరూంలో సిబ్బంది తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు, నివాసాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దాదాపు గంటకు పైగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, షోరూంలో ఉన్న పలు కొత్త బైక్‌లు, ఫర్నీచర్ అగ్నికి ఆహుతయ్యాయి. ఆస్తి నష్టం భారీగానే ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. వాహనాల టైర్లు, ఇతర ప్లాస్టిక్ విడిభాగాలు కాలిపోవడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.నగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాల నేపథ్యంలో వ్యాపార సముదాయాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ వైరింగ్ తనిఖీలు, ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను త్వరలోనే వెల్లడిస్తామని కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపారు

## ఈనెల13న యధావిధిగా రవాణా శాఖ సేవలు ..

**వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి..**
**జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో/ ఫిబ్రవరి/ 12 ధర్మ ఘంట**



ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్ గురువారం స్పష్టం చేశారు. ఈ నెల13 తారీకు నుండి యధావిధిగా... ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆర్టిఏ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు కార్యాలయంలో స్లాట్ బుక్ బుక్ చేసుకోవచ్చని, వినియోగదా రులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

## తల్లాడ లో కార్మిక సమ్మె విజయవంతం .




**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

తల్లాడలో స్థానిక మండల కేంద్రంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో వామపక్ష పార్టీల నాయకులు మద్దతు తెలిపి కార్మిక హక్కుల కోసం పోరాటంలో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి అయినాల్ రామలింగేశ్వర రావు అధ్యక్షతన బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలోఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ , టి యు సి ఐ జిల్లా నాయకులు డి శ్రీనివాసరావు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు షేక్ లాల్మియా రైతు సంఘం జిల్లా నాయకులు తాత భాస్కరరావు సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్ సిఐటియు మండల నాయకులు షేక్ మస్తాన్, గుడిపల్లి కృష్ణ, చిర్రా లింగయ్య, ఇమ్మడి రామకృష్ణ షేక్ ఇబ్రహీం అంగన్వాడి నాయకురాలు నాగమణి, ఆశ వర్కర్ల నాయకులు తాళ్ల రాణి, సిపిఎం నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య మన్నేపల్లి రామారావు ఆదూరి జీవరత్నం రాజ బోయిన సైదులు షేక్ నన్నేసాహెబ్ పెరసాని వెంకటయ్య మేడి బిక్షం మన్నేపల్లి అర్జున్ రావు ధరావత్ వెంకటేశ్వర్లు దుగ్గిదేవర సత్యం మేడి అశోక్ దడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పూర్తిగా తగ్గిపోయే వ్యాధి, అపోహాలు నమ్మకండి..

డిప్యూటీ డిఎంహెచ్ఓ
డాక్టర్ ప్రదీప్,


**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సత్తుపల్లి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ గురువారం ఆస్మికంగా తనిఖీ చేశారు. ం అనంతరం:- క్షయ వ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని, అపోహాలు పెట్టుకోవద్దని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ తెలిపారు, గురువారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ కిట్లు అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని, న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్నామని, ఆయా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మండలంలో ఎవరైనా దాతలు ఉంటే క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్లు అందించేందుకు అవకాశం ఉందన్నారు, డాక్టర్ కె. ప్రత్యూష, డాక్టర్ మౌనిక, క్షయ చికిత్స సూపర్వైజర్ వై సురేష్, హెల్త్ సూపర్వైజర్ ఝాన్సీ పాల్గొన్నారు.



## చిన్నారి భావన ను ఆశీర్వదించిన..
## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 ధర్మ ఘంట**



పెద్ద మునగాల బైరమ్ జయరాజు శ్రీలక్ష్మి ల కూతురు భావన ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను. డేగల వెంకటేశ్వర్లు మరికంటి ఎల్లయ్య తలారి ప్రేమ్ చందు ఉప్పతల ఎల్లయ్య పిట్టల వెంకటేష్ రాజశేఖర్ పరికపల్లి వెంకన్న సీతారాములు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.